## తొలిమెట్టు కార్యక్రమంను సమర్థవంతంగా అమలు చేయాలి



జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా 16లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం16, నవంబర్, 2022 16 పేజీలు




2లో..

# పువ్వా..పువ్వా.. పూయవే

ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్:

టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల నెత్తిన బీజేపీ పాలుపోసినట్టయింది. ఉటుందో..ఊడుతుందో తెలియని భయంతో బెంగపెట్టుకున్న టిక్కెట్ల రందిని కమలం పార్టీ తీర్చినట్టయింది. బీజేపీ చేపట్టిన ఆకర్ష్ ఆపరేషన్‌తో ఆ పార్టీకి ఒనగూరే లాభమెలా ఉన్నా టీఆర్ఎస్ నేతలకు మాత్రం అధిష్టానం వద్ద గౌరవం అమాంతం పెరిగిపోయింది. కమలం స్పీడుతో పార్టీ నేతలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పరిస్థితి రావడంతో అసంతృప్త నేతలకూ అధిష్టానం నుండి బుజ్జగింపులు ఆరంభమైనట్టు తెలుస్తోంది. ఎర్రజెండాలను తోక పార్టీలంటూ తేలిగ్గా కొట్టిపారేసిన సీఎం కేసీఆర్ ప్రస్తుతం "కలిసే పోదాం ఎన్నియలో" అంటూ స్నేహగీతం అందుకోగా తమ అవసరాన్ని టీఆర్ఎస్ గుర్తించేలా చేసిన పువ్వుపార్టీ అన్ని ప్రాంతాల్లో పూయాలంటూ కామ్రేళ్ళు లోలోన ఆకాంక్షిస్తున్నారు.

- కమలం సాక్షిగా టీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఖుషీ ఖుషీ
- అధికార పార్టీలో నేతలకు అధిష్టానం అగ్రస్థానం
- సిట్టింగ్‌లకే సీట్లు ఖాయమంటూ కేసీఆర్ హామీ
- బీజేపీ వైపు చూడకుండా అధినేత కాలడ్డు
- అసంతృప్త నేతలకూ టచ్‌లోకి పార్టీ పెద్దలు
- కామ్రేళ్ళకూ కలిసొచ్చిన టీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ కయ్యాలు

## ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలి



8లో..

- జిల్లాలో 155 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- రైతులు దళారులను నమ్మి మోసపోరాదు
- ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

## నేరాల నియంత్రణలో ప్రజలకు భాగస్వామ్యం



16లో..

సీసీకెమెరాల కంట్రోల్‌రూం ప్రారంభించిన సీపీ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : నేరాల నియంత్రణలో భాగంగా జనగామ, జనగామ పట్టణ పోలీస్ ఆధ్వరనయంలో పట్టణంలో ప్రజల భాగస్వామ్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీకెమెరాల కమాండ్ కంట్రోల్ రూంను వరంగల్ పోలీస్‌కమిషనర్ డా.తరుణ్‌జోషి ప్రారంభించారు.

## స్వరాష్ట్రంలో ప్రతీ ఒక్కరికి సూపర్ స్పెషాలిటీ వైద్యం





2లో..

- 33 జిల్లాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటు దిశగా ముందుకు
- ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అదనంగా 1150 సీట్లు
- 57 ఏళ్ల ఉమ్మడి పాలనలో 3 వైద్య కళాశాలలుంటే, 8 ఏళ్ల స్వపరిపాలనలో 12 కళాశాలలు
- రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు - వర్చువల్ విధానంలో ప్రారంభించిన సిఎం

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్:

వైద్య కళాశాలలను నిర్మించడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. సీఎం మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వైద్య కళాశాలల్లో చేపట్టిన తరగతుల ప్రారంభోత్సవాలను పురష్కరించుకొని చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని తొర్రూర్‌రోడ్డులో 560 కోట్లతో నిర్మిస్తున్న

# పువ్వా..పువ్వా..పూయావే

(మొదటి పేజీ తరువాయి..)

టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల నెత్తిన బీజేపీ పాలుపోసినట్టయింది. ఉటుందో..ఊడుతుందో తెలియని భయంతో బెంగపెట్టుకున్న టిక్కెట్ల రందిని కమలం పార్టీ తీర్చినట్టయింది. బీజేపీ చేపట్టిన ఆకర్ష్ ఆపరేషన్‌తో ఆ పార్టీకి ఒనగూరే లాభమెలా ఉన్నా టీఆర్ఎస్ నేతలకు మాత్రం అధిష్టానం వద్ద గౌరవం అమాంతం పెరిగిపోయింది. కమలం స్పీడుతో పార్టీ నేతలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పరిస్థితి రావడంతో అసంతృప్త నేతలకూ అధిష్టానం నుండి బుజ్జగింపులు ఆరంభమైనట్టు తెలుస్తోంది. ఎర్రజెండాలను తోక పార్టీలంటూ తేలిగ్గా కొట్టిపారేసిన సీఎం కేసీఆర్ ప్రస్తుతం "కలిసే పోదాం ఎన్నియల్లో" అంటూ స్నేహగీతం అందుకోగా తమ అవసరాన్ని టీఆర్ఎస్ గుర్తించేలా చేసిన పువ్వుపార్టీ అన్ని ప్రాంతాల్లో పూయాలంటూ కామ్రేళ్ళు లోలోన ఆకాంక్షిస్తున్నారు.

రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణలు టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కలిసొస్తున్నాయి. నిన్నటి వరకూ అధిష్టానం పెద్దల అపాయిట్మెంట్‌కు కూడా నోచుకోని ఎమ్మెల్యేలకు ఇప్పుడు అధిష్టానమే అందుబాటులోకి వచ్చింది. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం వెలుగులోకి వచ్చిన నాటి నుండి అప్రమత్తమైన టీఆర్ఎస్ తొలుత ఇంటిని సర్దుకొని ఆ తర్వాత బీజేపీ తో సమరానికి సన్నద్ధమవ్వాలని భావిస్తోంది. అందులో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్ధేశం చేశారు. ఎమ్మెల్యేలలో అభద్రతా భావాన్ని పోగొట్టేలా సిట్టింగ్‌లకే తిరిగి సీట్లు కెటాయిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రాలలోనే ఉండి రానున్న ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యోన్ముఖులను చేశారు. అయితే జిల్లాలో సగానికి పైగా సిట్టింగ్‌లకు తిరిగి ఛాన్స్ ఉండదని అందరూ భావిస్తున్నా తరుణంలో టీఆర్ఎస్ అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయం భయపడుతున్న వారికి అభయమిచ్చినట్టయింది. జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలపై సీఎం కేసీఆర్ అసంతృప్తిగా ఉన్నట్టు గతంలో వార్తలు వచ్చిన విషయం విధితమే...ఈ నేపథ్యంలో తమ టిక్కెట్లపై బెంగపెట్టుకొని పక్క చూపులు చూస్తున్న కొందరు ఎమ్మెల్యేలకు ఇది తీపి కబురుగా మారింది. అయితే కేసీఆర్‌కు ఉన్నట్టుండి సిట్టింగ్‌లపై ప్రేమ కలగడం వెనక చాపకింద నీరులా దూసుకొస్తున్న బీజేపీ పార్టీనే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. టిక్కెట్లు దక్కవని భావనతో కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు బీజేపీ వైపు చూసే అవకాశం ఉండటంతో ముందుగానే పసిగట్టిన అధిష్టానం స్పష్టమైన హామీ ఇవ్వడం ద్వారా వారిని కట్టడి చేయగలిగిందని రాజకీయ విశ్లేషకులు భావిసు _న్నారు. మరోవైపు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు సూచించిన పనులకు నేడోరేపో గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా వారి నుండి జాబితా కూడా తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో అభివృద్ధి పనులకుగాను నియోజకవర్గాల్లో నిధుల వరద పారనుండటం కూడా ఎమ్మెల్యేలకు కలిసొచ్చే అంశంగా చెప్పవచ్చు. సిట్టింగ్ ఎమ్మెల్యేల కొందరిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తమకు అవకాశం దక్కుతుందని ఎదురు చూసిన కొందరు ఆశావాహులకు మాత్రం కేసీఆర్ ప్రకటన చేదు గుళికే అయింది. మొత్తంగా చేజారిపోతుందనుకున్న సీటు తిరగి దక్కించుకున్నామనే ఆనందం కొందరు ఎమ్మెల్యేలలో ఉండగా ఇందుకు కారణమైన బీజేపీ వారికిప్పుడు ఆపద్భాందవిగా మారిందని చెప్పవచ్చు. మరో వైపు మునుగోడు ఎన్నిక వరకూ కమ్యూనిస్టు పార్టీలను ఎడమ కంటితో కూడా చూడని టీఆర్ఎస్‌కు ఇప్పుడు బీజేపీ పుణ్యమాని కామ్రేళ్ళతో కలిసి నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అదలా ఉండగా గత కొంతకాలంగా పార్టీలో అసంతృప్తిగా ఉన్న సీనియర్ నేతలకు సైతం స్వయంగా సీఎం కేసీఆర్ టచ్‌లోకి వస్తున్నట్టు తెలుస్తోంది. పార్టీలో తిరిగి వారిని యాక్టివ్ చేసేలా స్పష్టమైన హామీలతో భవిష్యత్‌పై హామీలు ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా చూస్తే సిట్టింగ్ ఎమ్మెల్యేలకు పార్టీలో అమాంతం పెరిగిన గౌరవం, సీనియర్ నేతలలో కేసీఆర్ సంప్రదింపులు, కమ్యూనిస్టులు ఇప్పుడు తోడబుట్టిన వారిలా మారడం ఈ పరిణామాలన్నింటికీ బీజేపీయో కారణంగా కనిపిస్తోంది. దీంతో బయటకు చెప్పలేకపోయినా తమ అవసరాని ్న అధిష్టానం గుర్తించేలా చేసిన కమలంపై కొద్దో గొప్పో తమ పార్టీకి పోటీనిచ్చేలా నిలదొక్కుకోవాలన్న ఆకాంక్ష అందరిలోనూ వ్యక్త మవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

# స్వరాష్ట్రంలో ప్రతీ ఒక్కరికి సూపర్ స్పెషాలిటీ వైద్యం

(మొదటి పేజీ తరువాయి..)

మెడికల్ కళాశాలలో నిర్మించిన నర్సింగ్ కళాశాలలో అన్లైన్ తరగతులను ప్రారంబించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇదొక సువర్ణ అధ్యాయమని బంగారు తెలంగాణ సాకార దిశగా కొన సాగుతుందనడానికి నిదర్శనమాన్నారు. ప్రజలందరూ మర్చిపోలేని మరపురాని రోజులని అన్నారు. వైద్యరంగంలో వినూత్న మార్పులు చోటు చేసు కుంటున్న ఈ తరుణంలో వైద్య కళాశాలలను నిర్మించు కోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 16మెడికల్ కళాశాలలు ఉన్నాయని మరో 17మెడికల్ కళాశాలలను ప్రారంభించుకోవాల్సి ఉందన్నారు. కేవలం రెండు సంవత్సరాల్లో వైద్య కళాశాలలను నిర్మించు కోవడం గర్వించ దగిన విషయమన్నారు. గతంలో 850 సీట్లు ఉన్న వైద్య కళాశాలల సీట్లు 2790కు పెంచు కోవడంతో నాలుగు రెట్లుగా పెరిగినట్లు భావించాలన్నారు. అదేవిదంగా 515 పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు ఉండగా 1180పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లకు పెంచుకున్నామని, అదేవిదంగా సూపర్ స్పెషాలిటీ సీట్లు 70ఉండగా 150కు పెంచుకోవడం జరిగిందన్నారు. జనాభాకు తగినట్లుగా వైద్యులు అవసరమని అదేవిదంగా వైద్య సహాయం సిబ్బందిని పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యరంగం పటిష్టం చెయడమే తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ఉద్దేశంగా పేర్కొన్నారు. పారామెడికల్ విద్యను పటిష్టం చేస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధిలో బాగంగా మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, వంటి పథకాలకు ప్రజలు నీరాజనం పట్టారన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలైన ములుగు, భూపాలపల్లి ప్రాంతాలలో వైద్యసౌకర్యాలు మెరుగు పరచాలన్న ఉద్దేశంతో మెడికల్ కళాశాలను మంజూరు చెయ్యడం జరిగిందన్నారు. కరోనా మహమ్మారితో ప్రపంచమే గడగడ లాడిందని, అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశం కూడా సరైన వైద్య సహాయం అందక ఎంతోమంది మృత్యువాత పడ్డారని తెలిపారు. వైద్యరంగం విశిష్టత తెలిసి రావడం వైద్యం పటిష్టంగాఉంటే నష్టం తక్కువగా ఉంటుందని వైద్యరంగం సరిగా లేనిచోట ఎంతో నష్టం జరిగిందన్నారు. వైద్యరంగంతో పాటు అనుబంద రంగాలను కూడా పెంచు కోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. వైద్య విద్యార్థులు డాక్టర్లుగా నిష్ణాణితులై ప్రజలకు విస్తృతసేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ శశాంక మాట్లాడుతూ స్వర్ణాక్షరాలతో లిఖించుకునే రోజుఇదని చరిత్రలోనే మరపురాని రోజుఅన్నారు. వైద్యకళాశాల శంకుస్థాపనతో పాటు ప్రారంబించుకునే అదృష్టం అందరికి దక్కదని తనకు దక్కినందుకు గర్వకారణగా ఉందన్నారు. 2021జూన్ నెలలో ప్రారంభించుకుని సంవత్సర కాలంలో పూర్తి చేసుకోవడం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. ప్రజాప్రతినిదులు అధికారులు సంయుక్తంగా సమన్వయంతో చేపట్టిన సమిష్టి కృషి ఫలితం అన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న రహదారిని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుతం 150 సీట్లకుగాను 90మందికి హాస్టల్ వసతి కల్పించడం జరిగిందని మిగిలిన వారికి కూడా హాస్టల్ సదుపాయం కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దూరమైన ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పిస్తామన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తామని బాద్యత తీసుకుంటామని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. విద్యార్థులు సీటు సాదించాం కదా అని నిర్లక్ష్యం తగదని తొలి మెట్టుగా భావించాలని కసితో నిరంతరం లక్ష్యం సాదించే వరకు పోరాట పటిమను అలవాటు చేసుకోవాలన్నారు. మొట్ట మొదటి వైద్య విద్యార్థులతో మొదలైన బ్యాచ్ వైద్యవిద్యలో రాణించి జిల్లా కీర్తిని పెంచాలన్నారు. మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఒకప్పుడు వైద్య విద్యార్థినని, ఎంతో కష్టంతో కూడుకున్న వైద్యవిద్య ధనికులకే అందు బాటులో ఉండేదని, నేడు మారుమూల ప్రాంతాలకు అందుబాటులోకి రావడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ ఘన కీర్తి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అనంతరం వైద్యవిద్యార్థులు మాట్లాడుతూ తాము కన్నకలలను సాకారం చేసిన ప్రభుత్వాన్ని మరువలేమన్నారు. వైద్య విద్యలో రాణించి సామాజిక సేవలో కొనసాగుతా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కొమరయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపల్ జె.వెంకటేశ్వర్లు, కళాశాల సూపర్‌డెంట్ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి హరిష్‌రాజు, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వెంకటరాములు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, తాహశీల్దార్ నాగభవాణి, కౌన్సిలర్ హరినాయక్ ,ఎంహెచ్ డాక్టర్ సీతామహాలక్ష్మి, ఆర్అండ్‌బి, ఈఈ తానేశ్వర్, టిఎస్ ఎం ఐడిసి ఈఈ ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.







# నగర కమీషనర్‌ను కలిసిన కార్పొరేటర్

**పోచమ్మమైదాన్, నవంబర్ 15, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి డివిజన్‌లోని అభివృద్ధి పనులు, తదితర అంశాలపై మంగళవారం నగర కమీషనర్ పి. ప్రావీణ్యతో చర్చించడంతో పాటు, డివిజన్‌లో పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# లయన్ గంగారపు రజనీకాంత్‌కు ఘన సన్మానం

**హసన్ పర్తి నవంబర్ 15ప్రభాతవార్త:**

పద్మశాలి ముద్దుబిడ్డ లయన్ గంగారపు రజనీకాంత్‌ర లయన్స్ అంతార్జాతీయ సంస్థ అధ్వర్యంలో నిర్వహించే దక్షిణ ఆసియా ఖండా సాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన సందర్భంగా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు దికొండ బిక్షపతి అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి ముద్దు బిడ్డ లయన్ గంగారపు రజనీకాంత్ ఉన్నత శిఖారాలు చేరుకోవాలని మనస్ఫూర్తిగా అంతర్జాతీయ సంస్ద కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా స్ఘన సభ్యులు చెన్నూరి శ్రీనివాస్, ఎలిగేటి వేంకటేశ్వర్లు, పోరండ్ల వ్కెటేశ్వర్లు, నల్ల గోపి, నల్ల సుదన్శన్, బండారి శేఖర్, బొల్లు యుగేందర్, నల్ల బిక్షపతి, తదిలరులు కుల బంధువులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# రంగశాయిపేట సిఐటీయు నూతన కమిటీ ఎన్నిక

**మామునూర్ నవంబర్ 15 ప్రభాతవార్త:**

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల్ రంగాశాయ పేట ఏరియా సిఐటీయూ 2వ మహసభల సందర్బంగా సిఐటీయూ రంగశాయపేట ఏరియా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినంది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పాల్గొన్నారు. ఈ మహసభలను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సిఐటీయూ కమిటీ ఎన్నిక జరగడం చాలా సంతోషం అన్నారు. జిల్లాలో కార్యికులు సిఐటీయూ పిలుపు మేరకు పనిచేయలని అన్నారు. వరంగల్ జిల్లా వర్కర్స్ అండ్ ఎంప్లాచిస్ కి కనీస వేతనం ఇవ్వాలని సిఐటీయు రంగశాయి పేట ఏరియా కోకన్వీనం నలిగంటి అనిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా బాద్యులు, సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు మాలోతు సాగర్ మాట్లాడుతూ కార్మికులకు అండగా నిలిచేది ఒక్క సిఐటీయూ యూనియన్ మాత్రమే అన్నారు. సిఐటీయూనే అన సమస్య వచ్చిన అందరు ఐక్యంగా ఉండి పోరాడాలని అన్నారు. అనంతరం రంగశాయిపేట సిఐటీయూ ఏరియా కన్వీనర్ గా గణిపాక ఓదెలు, కో కన్వీనర్స్ ఎం సాగర్, టి రత్నం, ఎస్ దాసు, లక్క రమేష్, గజ్జ చందు, నలిగంటి అనీల్, రాధిక, మొగుళ్ళ అనిల్, రాజరావు పెద్ద రాజు, స్వరూప రాణి, లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వ మహిళా ఏరియా కార్యదర్శి మాలోతు ప్రత్యుష, సాంబమూర్తి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రజక కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు వెళ్ళాలి

**జిల్లా రజక వృత్తి దారుల సంగం కన్వీనర్ కంచర్ల కుమరస్వామి**

**హసన్‌పర్తి నవంబర్ 15ప్రభాతవార్త:**

రజక కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు వెళ్ళినప్పుడే సంక్షేమ పలాలను పొందవచ్చని హన్మకొండ జిల్లా వృత్తిదారుల సంగం కన్వీనర్ కంచర్ల కుమరస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం హన్మకొండ వెస్ట్ రామ్ నగర్ లో నూతన కమిటీ నిర్మాణం లోభాగంగా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రజకులు ఎంతో వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధి బాధ్యత ప్రభుత్వందే అన్నారు. సీఎంకేసీఆర్ గతంలో ప్రకటించిన 250 కోట్లు విడుదల చేసి పేద, మద్య తరగతి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. రజక సహకార సంఘాలకు, సబ్సిడి రుణాలు ఇవ్వాలని రజకాభివృద్ధి సంస్దలకు పాలకమండలిని నియమించాలని కోరారు. యాభై ఏండ్లు నిండి రజక వృత్తి చేయు వారికి ప్రభుత్వం పింఛను మంజూరు చేయాలని నగరంలో రజకులకు మూడు ఎకరాలు కేంటాయించి భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని అన్నారు. అనంతరం 33మంది తో కేడిన కమిటీ ని ఎన్నుకున్నారు. హన్మకొండ సౌత్ మండల నూతన రజక వృత్తి దారుల సంఘం కమిటీ అధ్యక్షు, కార్యదర్శులుగా నాగేవెల్లి విజయ్, చిట్యాల మహేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు సహకార సహయ కార్యదర్శి వైనాల లత నేరేళ్ల రాజశ్వరి సోషల్ మీడిమా ఇన్చార్జిగా చాగంటి మంజుల, సభ్యులుగా పెద్దాపురం రాములు, ఉప్పుల శేఖర్, లావణ్య రాధిక, కవిత, శివాజీ, విజయ్, కవిత, స్వప్న, పాల్గొన్నారు.

# మాంస ఉత్పత్తుల పై శిక్షణ కార్యక్రమం

**శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.రాజన్న**

**మామునూర్ నవంబర్ 15 ప్రభాతవార్త:**

కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విలువ ఆధారిత మాంసం ఉత్పత్తుల పై మూడు రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం జరిగినంది. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా.రాజన్న మాట్లాడుతూ మాంసం మొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా డాక్టర్ అరుణ్ జ్యోతి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త మాట్లాడుతూ అవుట్‌లెట్ నిర్వహణ, వ్యాపారం పాటించవలసిన పద్దతులను వివరించారు. అదేవిధంగా డా.జగదీష్ కుమూర్ అసిస్టెంట్ ప్రొఫేసర్ పశువైద్య కళాశాల మామునూర్ మాంసం యొక్క సురక్షితమైన నిర్వహణ మయిము నిల్వపద్దతులపై వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవైత్తల బృందం, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

**వాహనధారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం నేరం**
**సరైన దృవ పత్రాలు లేకుండా వాహనాలు నడపరాదు**
**కాజీపేట ఏసిపి పి.శ్రీనివాస్**

*వరంగల్ క్రైమ్ నవంబర్ 15ప్రభాతవార్త:*

వాహన దారులు నిత్యం రవాణాచేసే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాల మీదికి తెచ్చుకో వద్దనీ కాజీపేట ఏసిపి పి. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తెల్లవారు జామున ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉనికి చర్ల పరిసర గ్రామాల్లో నాఖా బంది కార్యక్రమం కాజీపేట ఏసీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రమంలో వంద వరకు సరైన ధ్రువ పత్రాలు లేని వాహనాలను ఆరువేల విలువ చేసి అక్రమ




మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఎసిపి మాట్లాడుతూ పట్టుకున్న వాహనాలను అపరాధ రుసుము విధించామని, అక్రమ మద్యం విక్రయిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. మొబైల్స్ వాడే వారు అప్రమత్తంగా ఉండాలని అపరిచితులు కాల్ చేసి మీ మొబైల్స్ కు వచ్చే మెస్సేజ్ లు ఓటీపీ నంబర్లు అడిగితే నిర్ధారించు కున్నాకే సమాదానం చేప్పాలని ఒకవేళ ఎలాంటి అను మానం వచ్చినా 100కు డయల్ లేదా స్థానిక పోలీసులకు సమా చారం ఇవ్వాలని గ్రామ ప్రజలకు సూచించారు. సైబర్ నేరాలు ఆరికట్టడం ప్రజల భాగ్యస్వా మ్యంతోనే సాధ్యమని, ఎలాంటి అపరిచిత వ్యక్తులు కనిపించినా సమాచారం సేకరించి పోలీసులకు సహాయం చేయాలని అన్నారు. గుట్కా, గ్యాంబ్లింగ్, గంజా, గుడుంబా, ఎక్కడ విక్రయించినా సమాచారం ఇవ్వా లని మన పిల్లలు వాటికి బానిసలుగా మార కుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సాగర్ ఇన్స్ పెక్టర్ ఒ.రమేష్, మండికొండ ఇన్స్పెక్టర్ జి.వేణు. కాజీపేట ఇన్స్ పెక్టర్ కె.మహెందర్ రెడ్డి, 8మంది ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నిజాయితీ చాటుకున్న గుగులోతు రామకిషన్

**మట్టేవాడ ఇన్స్పెక్టర్ సీహెచ్. రమేష్**

*వరంగల్ క్రైమ్ నవంబర్ 15ప్రభాతవార్త:*



దొరికిన బ్యాగును నిజాయితీగా తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో అప్ప జెప్పిన గుగులోతు రామ్కిషన్ మట్టేవాడ ఇన్స్ పెక్టర్ సీహెచ్. రమేష్ అభినందనలు తెలిపారు. ఏ సంద ర్భంగా సిఐ మాట్లా డుతూ మంగళవారం ఉదయం 8గంటలకు అంబాలకు చెందిన ఫైమా సుల్తానా భర్త అప్జల్‌పాష దూపకుంట మైనార్టీ స్కూల్లో అటెండర్‌గా పనిచేస్తుంది. అవిడ తన స్కూటీమీద అవబాల నుండి దూపకుంట వైపు వెళ్తూ, కిట్స్ కాలేజ్ సమీపంలో తన మొక్క బ్యాగును పోగొట్టుకుంది. అదే సమయంలో వరంగల్ మట్టేవాడ ఏరియాకు చెందిన గుగులోతు రామకిషన్ తన కొడుకుని కిట్స్ కాలేజీ దగ్గర ఉన్న షైన్ స్కూల్లో డ్రాప్ చేసి వస్తూ అట్టి బ్యాగును గమనివచి దానిని తీసుకువచ్చి మట్వాడ పోలీస్ స్టేషన్ నందు అప్పగించాడు. వివరాలు సేకరించి సదరు బ్యాగు ఫెమా సుల్తానదిగా నిర్ధారించి వారికి సమాచారం అందించి ఆమె భర్త అప్జల్‌పాషా కు అట్టి బ్యాగును అప్పగించడం జరిగింది. అట్టి బ్యాగులో సదరు ఫైమా సుల్తానా యొక్క నిత్యవసర వస్తువులు పది వేల రూపాయల విలువ కలిగిన సెల్ఫోన్ ఉండగా దానిని అప్జల్ పాషాకు అప్పగించి వస్తువులకు తగు జాగ్రత్త తీసుకోవాలని సూచనలు తెలియజేశారు. దొరికిన బ్యాగు తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో అప్పగించిన రామకిషన్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## వీధి కొక్క బెల్ట్ షాపు!

**మద్యం కల్తీ కానిది లేదు!**

*(పరకాల-ప్రభాతవార్త)*

పరకాల పురపాలక సంఘం పరిధిలో వీధికి ఒకటి,రెండేసి బెల్ట్ షాపులు నిరాటకంగా కొనసాగుతున్నాయి.ఉదయం బ్రాండి షాపులు తెరచే దాకా తిరిగి రాత్రి వైన్ షాపులు మూతపడిన తర్వాత ఆల్ టైప్స్ ఆఫ్ మద్యం లభిసో_ంది.చాలా మట్టుకు ఈ మద్యంలో నీరు లేదా ఛీప్ లిక్కర్‌తో కల్తీ చేస్తున్నారని మద్యపాన ప్రియులు ఆరోపిస్తున్నారు.మద్యం దొరకని సమయంలో బెల్ట్ షాపులే శరణ్యం అనుకోని మద్యపాన ప్రయులు లాగి ంచేస్తున్నారు.రాత్రి వేళల్లో అర్ధరాత్రి దాకా బెల్ట్ షాపులు కొనసాగుతూనే ఉంటాయి.అంతేకాకుండా కోడి కూతకంటే ముందే బెల్ట్ షాపులు తెలుసుకోవడం విశేషం.ఎందుకంటే ఉదయమే పెగ్గు పడకపోతే కాళ్లు చేతులు కదిలించలేనంతగా బానిసలైన మదయ్పాన ప్రియులు చాలామంది ఉన్నారు.అంతేకాకుండా వివిధ ప్రాంతాలకు చేరుకోవాల్సిన ప్రయాణికులు సైతం ఉదయం రాత్రి వేళల్లో బెల్ట్ షాపులను ఆశ్రయిస్తుంటారు.కాగా వైన్ షాప్ ధర కంటే రూ.10 నుంచి రూ.50 దాకా అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.ఇంత బహిరంగంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ఎక్సైజ్,పోలీస్ శాఖల అధికారులు పట్టించుకోకపోవడం జనం అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.కొన్ని బెల్ట్ షాపుల దుకాణ సముదాయాల కొనసాగడం విశేషం.పరకాలలో లైసెన్స్ మద్యం షాపుల కంటే కూడా బెల్ట్ షాపులు మూడింతలు ఉండటం గమనార్హం.బెల్ట్ షాపులు అంతగా కొనసాగుతున్నాయంటే అధికారుల నిజాయితీ తేటతెల్లమవుతుందని జనం విమర్శిస్తున్నారు.

## ఎక్సైజ్ కార్యాలయంలో 29 వాహనాల వేలం

*పరకాల, నవంబర్ 15, ప్రభాతవార్త*



పరకాల ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం సీజ్ చేసిన 29 వాహనాలను వేలం వేయగా రూ.3.13 లక్షల ఆదాయం వచ్చినట్లు పరకాల ఎక్సైజ్ సిఐ జగన్నాథరావు తెలిపారు. ఎక్సైజ్ కార్యాలయ ఆవరణంలో ఉదయం 10 గంటలకు వరంగల్ ఎక్సైజ్ డీపీఈవో లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. వివిధ నేరాల కింద సీజ్ చేసిన టూవిలర్స్, ఫోర్ వీలర్స్ 29 వామనాలను వేలం వేయగా 3,13,416 రూపాయల ఆదాయం వచ్చిందని ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధర వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ వేలం పాటలో వంద మందికి పైగా పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఈ వేలం పాటలో ఎక్సైజ్ ఎస్ఐ పద్మ, సిబ్బంది లక్ష్మణచారి, శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిన లాడ్జీలు

**- సాయంత్రం కాలంలో పోలీసుల తనిఖీలు**
**- పలువురుకి కౌన్సిలింగ్ చేసిన ఎస్సై రాముNాయక్**

*కురవి, నవంబర్ 15, ప్రభాతవార్త:*



జిల్లాలోని ప్రధాన పుణ్యక్షేత్రమైన కురవి వీరభద్ర స్వామి దేవాలయ సమీపంలో ఉన్న లాడ్జీలను మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సై రామునాయక్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. ఈ సమయంలో ఒక లాడ్జీలో పోలీసులు తనిఖీలు చేస్తుండగా మరో లాడ్జీలో కొంతమంది గుట్టు చప్పుడు కాకుండా పరారయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ లాడ్జీ యజమానులు రోజువారి రిజిస్టర్‌ను వినియోగించాలని, నిత్యం స్వామి వారిని దర్శించుకోవడం కోసం వచ్చే భక్తుల వివరాలు నమోదు చేసుకొని మైనర్లకు లాడ్జీలు అద్దెకు ఇవ్వకూడదన్నారు. ఇలాంటివి మరోసారి పునరావృతమైతే లాడ్జీ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు తనిఖీలో పట్టుబడ్డవారికి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రసమయిపై దాడి అమానుషం

*గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*



మానకొండూరు ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ రసమయి బాలకిషన్‌పై గుండ్లపల్లి గ్రామంలో జరిగిన దాడి అమానుషమని జిల్లా సాంస్కృతిక సారధి సీనియర్ కళాకారుడు మేర్గు రవీందర్‌గౌడ్ ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తన పాటతో ప్రజలందిరిని ఉద్యమం దిశగా కదిలించిన ఉద్యమకారుడి పట్ల ఇలాంటి చర్య చోటు చేసుకోవడం అమానవీయమన్నారు. ఒక పథకం ప్రకారం దాడికి పాల్పడడం హేయమైన చర్య అని ఇలాంటి ఘాతుకాలను తెలంగాణా కళాకారులు సహించబోరని అన్నారు. రసమయిపై దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మోచన, యుగేంధర్, ప్రవీణకుమారి, నరేష్, రాజ్యలక్ష్మి, చైతన్య, వేదవతి పాల్గొన్నారు.

## కార్మిక నాయకుల జిల్లా స్థాయి సమావేశం

**జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్**

*మామునూర్ నవంబర్15 ప్రభాతవార్త:*

భవణ నిర్మాన రంగాల కార్మిక సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ చిలువేరు



రాజేందర్ ఆద్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ పాల్గొన్నారు. ఇటీవల కాలం చేసిన కార్మిక రాష్ట్ర నాయకులు మల్లేశం ఆత్మకు శాంతి కలగలాని ఐదు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా కమిటి పూర్తి చేయడానికి అన్ని విదాలుగా సరైన నిర్ణయంతో ముందుకెల్లాలని కమిటీలను పూర్తిస్థాయిలో నిర్మించుకున్నప్పుడే కార్మిక సంఘాలు బలోపేతం అవుతాయని సూచించారు. జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌తో అందరూ కలిసి ముందుకు నడవాలని ఈ నెలలో జరిగే ర్యాలీకి జిల్లా కార్మికుల నుండి సహకారం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ మల్లం రమేష్ పటేల్, సంగినేని కృష్ణ, మహ్మద్ జావేద్, బత్తుల శ్రీను, నెక్కొండ మండల నాయకులు సురేష్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ఇన్‌స్ట్రాగ్రాం అకౌంట్ హ్యాకర్ అరెస్ట్

**ఇంతెజార్ గంజ్ ఇన్స్పెక్టర్ డి.మల్లేష్ యాదర్**

*వరంగల్ క్రైం నవంబర్15 ప్రభాతవార్త:*

సామాజిక మాద్యమంలోని ఇన్‌స్ట్రాగ్రాం అకౌంట్‌ను హ్యాక్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఇంతెజార్ గంజ్ ఇన్స్ పెక్టర్ డి.మల్లేష్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడిస్తూ దాదాపు నెల క్రితం వరంగల్ కు చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఉధ్యోగి యొక్క ఇన్‌స్ట్రాగ్రాం అకౌంట్‌ను హ్యాక్ చేసి తన అకౌంట్ ను తిరిగి ఇవ్వడానికి డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని పిర్యాదు చేశాడు. భాదితుడు ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి సైబర్ క్రైం విభాగం తో కలిసి దర్యాప్తు చేయడం జరిగింది. నిందుతుడు సిద్దిపేటకు చెందిన క్యాతం సాయి తేజ25 సంవత్సరాలుగా గుర్తించామని తెలిపారు. నిందుతుడు ఢిల్లీలో పి.జి చేసి ప్రస్తుతం గ్రూప్ ఎగ్జామ్ ప్రిపేర్ అవుతున్నాడని తెలిసిందని యువత సోషల్ మీడియా వాడేక్రమంలో వ్యక్తిగత సమాచారం షేర్ చేయొద్దని, ఒక వేళ సైబర్ నేరానికి గురైతే 1930 కి కాల్ చేయాలని, లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ టాస్క్‌లో ఇంతెజారన క్రైం ఎస్సై జనార్ధనన రెడ్డి. ఎఎఐలు ప్రశాంత్, సల్మాన్, సిబ్బంది శివ, రాజశేఖర్, భరత్ లు ఉన్నారు.



# పరకాల వార్త

## నటుడు కృష్ణ మృతి తీరనిలేటు

### బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను

*పరకాల, నవంబర్ 15, ప్రభాతవార్త*



ప్రముఖ చలన చిత్ర నటుడు,నిర్మాత నటశేఖర కృష్ణ మృతి పట్ల బీ ఆర్ ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్.మడికొండ శ్రీను ఒక ప్రకటనలో సంతాపాన్ని ప్రకటించారు. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, నిర్మాణ సంస్థ అధినేతగా,తెలుగు సినిమా రంగానికి ఐదు దశాబ్ధాల పాటు నటశేఖర కృష్ణ అందించిన సేవలను డాక్టర్ మడికొండ శ్రీను స్మరించుకున్నారు. సూపర్‌స్టార్ కృష్ణ 350కి పైగా సినిమాల్లో నటించి, సినీ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన కృష్ణ మరణం, తెలుగు చలన చిత్ర రంగానికి తీరని లోటని అన్నారు. విభిన్న కుటుంబ కథా చిత్రాలతో పాటు, ప్రజలకు సామాజిక స్పృహ కల్పించే సాంఘీక చిత్రాల నటుడిగా సూపర్‌స్టార్ కృష్ణ జనాదరణ పొందారని అన్నారు. డాక్టర్ మడికొండ శ్రీను తన చిన్నతనంలో నట శేఖర కృష్ణ అభిమానిగా తన సినిమాలని తప్పకుండా చూసేవాడినని గుర్తు చేసుకుంటూ స్మృతించుకున్నారు. నాటి కార్మిక, కర్షకలోకం కృష్ణను తమ అభిమాన హీరోగా, సూపర్‌స్టార్‌గా సొంతం చేసుకున్నారని డాక్టర్ మడికొండ శ్రీను గుర్తు చేసుకున్నారు. సొంత నిర్మాణ సంస్థను స్థాపించి, సినిమా రంగంలో నూతన ఒరవడులను ప్రవేశపెట్టిన ఘనత కృష్ణదేనన్నారు. నట శేఖర కృష్ణ కుటుంబ సభ్యులకు శ్రీను తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కొనసాగుతున్న కార్తీక మాస పూజలు

*పరకాల, నవంబర్ 15, ప్రభాతవార్త*



పరకాల పట్టణంలో ప్రసిద్ది శైవక్షేత్రమైన శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానములో మంగళవారం కార్తీక మాసోత్సవ వజ్రగధిత పాశుపత మహారుద్రయాగ సహితి ఆకాశదిపోత్సవ మహా అన్నదాన మహోత్సవములు అత్యంత వైభవముగా శైవాగమోక్తముగా ప్రముఖ శైవాగమ పండితులు కోమాళ్లపల్లి సంపత్‌కుమార్ ఆచార్యత్వమున నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 5గంటల సుప్రభాత సేవ మహాన్యాసపూర్వక విశేషోత్సవము, విశిష్ట పూజా కార్యక్రమాల అనంతరం 10 గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని బండారి కవిత- కృష్ణ కుటుంబ సభ్యులు మహాఅన్నదానం నిర్వహించారు. సాయంత్రం పూజా కార్యక్రమంలో భాగంగా ఆరు గంటల ఆకాశ దిపోత్సవము, చతుర్వేత పారాయణము నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు, పోచు సుజాత రాజు, కందుకూరి శ్రీధర్, యర్రం రాజు, రఘుపతి, బండి శ్రీధర్, ఏకు రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

*రాయపర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త*

మండలంలోని విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జడ్పిటిసి రంగుకుమార్, ఎంపిడివో జి.కిషన్, విద్యుత్ శాఖ ఏడీఈ ప్రశాంత్, ఎంపివో తుల రామ్మోహన్, ఏపివో కుమార్, విద్యుత్ శాఖ ఏఇలు తరున్, ముజఫర్, సర్పంచ్‌లు కోదాటి దయాకర్, గాదె హేమలత, రవీందర్‌రెడ్డి, యాకుబ్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ఐదు నెలలుగా అందని వృద్ధ కళాకారుల పింఛన్

### ముఖ్యమంత్రికి లేఖ

*పరకాల, నవంబర్ 15, ప్రభాతవార్త*

మూడు జిల్లాలకు చెందిన వృద్ధ కళాకారులకు అందిస్తున్న వృద్దాప్య పెన్షన్ ఐదు నెలలుగా ఖాతాలో జమ కావడం లేదని ఆ కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని పంపించారు. వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెందిన వృద్ధా కళాకారులకు ఐదు నెలలుగా పెన్షన్ రావడం లేదన్నారు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడిగి ఐదు నెలల పెన్షన్‌తో పాటు ప్రతినెల పెన్షన్ డబ్బులు ఖాతాలో జయ్యేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. తాము తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలు ఉద్యమంలో భాగస్వాములు అయ్యేలా ప్రదర్శనలు నిర్వహించామన్నారు. ప్రస్తుతం తాము చేతగాని పరిస్థితుల్లో ఉన్నామని జూన్ నెల నుంచి అక్టోబర్ నెల వరకు పెన్షన్ డబ్బులు విడుదల చేయాలని కోరారు. దరఖాస్తు సమర్పించిన వారిలో బిక్షపతి రావుల సాంబయ్య, మోహన్‌రావు, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలును వెంటనే చేపట్టాలి

*పర్వతగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అనంతారం, గోపనపల్లి గ్రామాల్లో వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌రావు మంగళవారం రైతుల వరి కల్లాల వద్ద ధాన్యం రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 15 రోజులుగా రైతులు తమ పంట పొలాలను కోతలు కోసం ధాన్యం రాశులుగా ఏర్పాటు చేసుకున్నారని గ్రామాల్లో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల ధాన్యం కుప్పలు ఎక్కడికి అక్కడే ఉన్నాయని వాటిని ఆరబోయడానికి రోడ్ల వెంట నానా అవస్థలు పడుతున్నారని వాపోయారు. మంత్రి ఎర్రబెల్లి సొంత మండలంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉండటం విచారకరమన్నారు. వర్దన్నపేట పర్వతగిరి మండలాల్లో వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయించకపోవడం సిగ్గుచేటన్నారు. మంత్రులకు, ఎమ్మెల్యేకు ఎన్నికలపై ఉన్న ప్రేమ రైతులపై లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యవక్రమంలో అనంతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరువారం దేవేందర్, మేకిరి బిక్షపతి, మేకిరి నాగేశ్వర్‌రావు, జంజిరాల రాములు, బేతి మహేందర్, పర్వరం రాణి, నీలం ప్రసాద్, గోపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మిట్టపెల్లి నాగార్జున, కాంగ్రెస్ నాయకులు బెల్లం రాజు, ఎండి. పాషా, బెల్లం కుమారస్వామి, గడ్డం రాజశేఖర్, బెల్లం కుమారస్వామి, కాసు రాములు, శ్రీనగర్ గ్రామ పార్టీ అద్యక్షులు రామారావు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*రాయపర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త*



రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ అన్నారు. మండలంలోని గన్నారం ఏకేతండా, సూర్యతండా పెరికేడు గ్రామాలలో పిఎసిఎస్, ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహించిన వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గట్టు నరి ్సంహాచార్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి. నయీమ్, సర్పంచ్‌లు కుక్కల భాస్కర్, మూడు రంగమ్మ, మునావత్ అమ్మి మాంజ్యానాయక్, చిన్నాల తారశ్రీ రాజాబాబు, ఎంపిటిసి మునావత్ వెంకన్న, బండి అనూష, రాజాబాబు, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు జాజు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్ పాల్గొన్నారు.

## జానెడు జాగ కోసం ప్రయాస!

### - 230 రోజులుగా అరిగోస!!

*పరకాల- ప్రభాతవార్త*



ఇంటి నిర్మాణం కోసం జానెడు జాగ ఇవ్వాలని నిరాశ్రయులు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్నారు. తాము వేసుకున్న గుడిసెల స్థలాన్ని తమకే కేటాయించాలని వారు 230 రోజులుగా అరిగోస పడుతున్నారు. గతంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల్లో గుడిసెల వారందరికి పరకాలలో భూమిని కేటాయించిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం పరకాల శివారులోని కొత్తకుంటను చదును చేశారు. ఆ ప్రాంతంలో 9.14 ఎకరాలా భూమి ఉంది దాంట్లో పరకాలకు చెందిన నిరాశ్రయులు గుడిసెలు వేసుకున్నారు. తొలి దశలో రెవిన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గుడిసెలను తొలగించారు. అయినా నిరాశ్రయులు సిపిఐ అండదండలతో తిరిగి గుడిసెలు వేసుకొని భూ పోరాటం కొనసాగిస్తున్నారు. 230 రోజులుగా నిరశ్రయులు ఉద్యమంలా పోరుపెడుతున్నా పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. అయినా పట్టువదలని విక్రమార్కులుగా ఆ నిరాశ్రయులు భూపోరాటం కొనసాగింస్తుండటం గమనార్హం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గతంలో లాగానే నిరాశ్రయులకు గుడిసెలు వేసుకున్నా జాగలను వారికి కేటాయించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గుడిసెలు వేసుకున్న జాగ కోసం నిరశ్రయులు గతంలో ర్యాలీలు నిర్వహించడం గమనార్హం. అంతేకాకుండా ధర్నాలు చేసి సంబందిత అధికారులకు వినతిపత్రాలు సైతం అందజేశారు. కాగా 230 రోజులుగా ఆందోళన కొనసాగిస్తున్న నిరాశ్రయుల ప్రయాసను పాలకులు పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా గుడిసెలు వేసుకున్న వారికి జాగ మంజూరి చేసి సొంత ఇంటి నిర్మాణానికి మూడు లక్షలు అందించి నీడ కల్పించాలని నిరాశ్రయులు డిమాండ్ చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పారదర్శకంగా నిర్వహించాలి

*రాయపర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త*

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కమిటీ సభ్యులు రైతులకు ఎలాంటి నస్టాలు రాకుండా పారదర్శకంగా బాధ్యతలను నిర్వర్తించాలని డీఆర్డీవో, డీఆర్డివో మట్టపల్లి సంపత్‌రావు సూచించారు. మంగళవారం వర్దన్నపేట, రాయపర్తి మండలాల్లోని మహిళా మండల సమైఖ్య కార్యాలయాల్లో వరి ధాన్యం కొనుగోలు కమిటీలకు, సీసీలకు కమిటీలు విధి విధానాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యవక్రమంలో డిఆర్డీవో మట్టపల్లి సంపత్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామైఖ్య సంఘాలను భలోపేతం చేయడానికి వీవోఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. వీవోఏలు విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వివిధ సంస్థల ద్వారా ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని కోరారు. వర్దన్నపేట ఎంపిపి అన్నమనేని అప్పారావు, జడ్పిటిసి మార్గం బిక్షపతిమ ఆట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. అడీషనల్ డీఆర్‌డీవో గొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను డిసెంబర్ లోపు పూర్తి చేయుటకు వీవోఏలు, సీసీలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట ఎంపిపి అన్నమనేని అప్పారావు, జడ్పిటిసి మార్గం బిక్షపతి, ఏపిడి గొట్టె శ్రీనివాస్, డీపీఎం భవాని మండల సమాఖ్య అధ్యక్షురాలు అరుణ, ఏపిఎంలు సుధాకర్, వేణు, కిషన్, సీసీలు గోలి కొమురయ్య, రమేష్, కృష్ణమూర్తి, వివిధ గ్రామాల కొనుగోలు కమిటీ సభ్యులు వీవోఏలు జ్యోతి, సుభద్ర, కవిత, మంజుల, మురళి, మండల సమాఖ్య సహాయకురాలు రేవతి తదితరులు పాల్గొన్నారు.



# అటవీ సంరక్షణ నియమాల బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి

## సంయుక్త కిసాన్ మోర్చా

<u>ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:</u>

మోడి ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన అటవీ సంరక్షణ నియమాల బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్ చేశారు. వరంగల్ హెడ్ పోస్టాఫీసు సెంటర్లో అటవీ సంరక్షణ నియమాల బిల్లును రైతు సంఘాల నాయకులు తగలబెట్టారు. ఇటీవల కేంద్రంలోని మోడి ప్రభుత్వం అటవీ సంరక్షణ నియమాలు 2022 బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ఈ దేశ సంపదను ప్రజల శ్రమను దోచుకుంటున్న బడా కార్పొరేట్లకు అనుకూలంగా తయారు చేయబడింది. దీనిని నిరసిస్తూ మన్యం పోరాట వీరుడు బీర్సా ముండా 147వ జయంతి సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ ఈ బిల్లు ప్రతులను దగ్ధం చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం ఎస్‌కేఎం జిల్లా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని దగ్ధం చేశారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కో కన్వీనర్లు రాచర్ల బాలరాజు, సోమిడి శ్రీనివాస్, నాయకులు సుదమల్ల భాస్కర్, బైరబోయిన ఐలయ్య, పసునూరి రాజు, గంద్రతి హరిబాబు, ఇనుముల కృష్ణ, ఎండి. అక్బర్, మైదంపాని అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కేయూ డిగ్రీ రెండవ, నాల్గవ సెమిస్టర్ ఫలితాల విడుదల

<u>ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు15 ప్రభాతవార్త :</u>

జూన్‌నెలలో నిర్వహించిన కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ రెండవ, నాల్గవ సెమిస్టర్ల ఫలితాలను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డితో కలిసి మంగళవారం విడుదల చేశారు. రెండవ సెమిస్టర్ బీఎస్సీలో 29శాతం, బీకాంలో 30శాతం, బీఏలో 20శాతం ఉత్తీర్ణత సాధించారని, నాల్గవ సెమిస్టర్‌లో బీఎస్సీలో 39శాతం, బీకాంలో 42శాతం, బీఏలో 42శాతం ఉత్తీర్ణత సాధించారని, ఫలితాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ జె.మధుకర్, డాక్టర్ సిహెచ్.రాధిక, ఎస్.జ్యోతి, ఆచార్య కె.రాజేందర్, ఆచార్య కనకరత్నం, డాక్టర్ బి.నాగరాజు, డాక్టర్ రాజు, డాక్టర్ మేఘనరావు, సహాయ రిజిస్ట్రార్ లింగంపల్లి రాము, సమ్మయ్య పాల్గొన్నారు.




## బాలల రక్షణకోసం ప్రతీపౌరుడు కృషిచేయాలి

### -చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కె.దామోదర్

<u>శాయంపేట, నవంబరు15 ప్రభాతవార్త :</u>

బాలలరక్షణ సంరక్షణ కోసం ప్రతీ పౌరుడు కృషిచేయాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కె.దామోదర్ అన్నారు. బాలల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం రోజు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం శాయంపేట జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ లైన్ 1098సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఎం.మాధవి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కె.దామోదర్ మాట్లాడుతూ బాలలు ఆపదలో ఉన్న బాలబాలికలకు తక్షణ పునరావాస చరనయలు తీసుకునేందుకు రాష్ట్రంలో అన్ని జిల్లాలకు బాలరక్షా భవన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాలల హక్కులకు భంగం కలగకుండా ఎప్పటికప్పుడు అవగాహన సదస్సులు నిర్వహించాలని, విజిలెంట్‌గా పనిచేసి బాలల స్నేహపూర్వక సమాజ నిర్మాణానికి కృషిచేయాలని కోరారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.సునీత మాట్లాడుతూ బాలలు ఒక గోల్‌పెట్టుకుని దానిని నెరవేర్చుకోవడానికి ఇష్టపూర్వకంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చెప్పారు. బాలల పరిరక్షణ విభాగం ఓఆర్‌డబ్ల్యు పి.విజయ్‌కుమార్ బాలల నేస్తం టోల్‌ఫ్రీ నంబర్ చైల్డ్ లైన్ 1098నంబర్‌ను వినియోగించుకోవాలని తద్వారా వచ్చిన సమస్యల పరిష్కారాలు, బాలల సంక్షేమ సమితివారు చూడాలన్నారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ టీమ్ సభ్యులు శృతి, మంజుల, శైలజ, ధన్యటీచర్స్, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## వాయిదా వద్దు.. క్రమశిక్షణతో మెలగాలి

### -కేయూ వీసీ ఆచార్య టి.రమేష్

<u>ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు15 ప్రభాతవార్త :</u>

వాయిదా వద్దు-క్రమశిక్షణతో మెలగండి అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. 2022-23విద్యాసంవత్సరానికి కేయూ ఇంజనీరింగ్ కళాశాల(కో ఎడ్యుకేషన్)లో బీటెక్ మొదటి సంవత్సరం ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో జరిగిన ఓరియంటేషన్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య టి.రమేష్ హాజరై విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. కేయూ జాతీయస్థాయి సంస్థకు ఏమాత్రం తీసిపోదన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు పుస్తక అధ్యయనంతోపాటు ఇతర అంశాలపై అవగాహన ఉండాలని, ఇంటర్ డిసిప్లిన్ అప్రోచ్ ఉండాలని, సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మీ శ్రమనునమ్ముకోవాలని, ఉద్యోగ సృష్టికర్తలు కావాలన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ కష్టపడే తత్వం, అంకితభావం, చిత్తశుద్ధి, క్రమశిక్షణతో ఫోకస్‌పెట్టి ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా విచ్చేసిన విశ్రాంత ఆర్థిక శాస్త్ర ఆచార్యులు, పూర్వపుసోషల్ సైన్స్ విభాగాల డీన్ ఆచార్య టి. జ్యోతిరాణి, ఇంజనీరింగ్ విభాగాల డీన్ ఆచార్య టి. శ్రీనివాసులు మాట్లాడుతూ నేటి మాధ్యమాలు కార్యక్రమాలు యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని, సాంకేతికత సంకల్పనకు సైన్స్ మూలం అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహేందర్, డాక్టర్ ఆర్. మేఘనరావు, సిహెచ్. రాధిక, అసిం ఇక్బాల్, ఎం.వేణుగోపాల్‌రెడినడ, సహాయ రిజిస్ట్రార్ బి.నేతాజి, ఇసాక్,ప్రభాకర్, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో క్షేత్ర ప్రదర్శన

<u>ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:</u>




ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో క్షేత్ర ప్రదర్శన క్షేత్రం నిర్వహించడం వలన కిసాన్ మేళాను వచ్చిన 11 జిల్లాలకు చెందిన రైతులు, హన్మకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు వరంగల్ ఏడిఆర్ ఉమారెడ్డి, ఉమ్మడి జిల్లాల జేడిఎలు, శాస్త్రవేత్తలు అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష్మి సీడ్స్, రైతులకు అందించినటువంటి హైబ్రీడ్ మొక్కజొన్న లక్ష్మి-405 దాదా సిక్కా రకాలకు సంబంధించిన మొక్కజొన్న కండెలను, నూతన పరిశోధిత వరి వంగడాలు అయినటువంటి లక్ష్మి- చార్మి, స్రవంతి రకాలను స్టాల్‌లో వీక్షించారు. ఈ కార్యక్రమంలో కంపెని ప్రతినిధులు, రైతు సోదరులు, వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## తపాల ఉద్యోగుల సంఘం గ్రూప్-సీ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

<u>ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:</u>



హన్మకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 3వ ద్వై వార్షిక అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం మహాసభలలో రాష్ట్ర కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఉకంటి మహేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎ.శ్రావణ్‌కుమార్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా ఎస్.రాఘవేంద్రగౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ మహాసభలకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతినిధులతో పాటు 500 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సెక్రటరి జనరర్ జనర్ధాన్ మజుందార్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె.వెంకట్, తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ కే.ప్రకాష్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారంనాయక్ హాజరై మహాసభలను ఉద్దేశించి ప్రసంగించారు.

## కేయూ లైబ్రరీలో పుస్తక ప్రదర్శన

<u>ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు15 ప్రభాతవార్త :</u>

గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రెండవరోజు పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాదె సమ్మయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెంబర్ ఇన్‌చార్జి డాక్టర్ రాధికరాని, డాక్టర్ ఎస్.సుజాత, తేజావత్ జావేర్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## ఉపాధ్యాయుని కుటుంబానికి పరామర్శ

*దుగ్గొండి, నవంబర్ 15, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన ఈదుల ఉప్పలి సమ్మయ్య మృతిచెందారు. మృతుడి ప్రార్ధివ దేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. మృతుడు కుమారుడు ఈదుల వీరస్వామిని పరామర్శించారు. ఈ పరామర్శలో టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కదారి బోగేశ్వర్, జిల్లా అధ్యక్షుడు జీ.వెంకటేశ్వర్లు, మైస శ్రీనివాస్, బొల్లం కొండ రమేష్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, రమేష్, ఉపాధ్యక్షులు అజయ్‌బాబు, పూజరి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయినీల సమస్యలు పరిష్కరించాలి




*నల్లబెల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*

కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో తాత్కాలికంగా ఉద్యోగులుగా పనిచేస్తున్న ఉపాధ్యాయినీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కదారి బోగేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ముందు మధ్యాహ్న భోజన విరామం సమయంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ అనే పదాలే ఉండవని పేర్కొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దానికి బిన్నంగా నేటి తెలంగాణలో కేజీబివి ఉపాధ్యాయుల శ్రమదోపిడి యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో మన హక్కులు, మనం సాధించుకోవాలంటే కేవలం పోరాటాల ద్వారానే సాధించబడుతాయని ఆయన గుర్తు చేశారు . రాష్ట్ర వ్యాప్తంగా టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న మూడు దశల నిరసన కార్యక్రమంలో పోరాటాలలో ఉపాధ్యాయులు తమవంతుగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అదేవిధంగా డిసెంబర్ 3న స్కూల్ ఎడ్యూకేషన్ డైరెక్టర్ కార్యాలయంల హైదరాబాద్ ముందు జరిగే నిరసన ప్రదర్శనలో అందరు పాలుపంచుకోవాలని ఆయన కోరారు. సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయినీలకు 27 రోజుల సాధారణ సెలువులు మంజూరి చేయాలని వారిని రాత్రి విదుల నుండి తొలగించి వారి స్థానంలో మ్యాట్రీనులను నియమించాలని అదేవిధంగా హెల్త్ కార్డులతో పాటు భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జీ.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అజయ్‌బాబు, కార్యదర్శి మనోజ్‌గౌడ్, మాజీ రాష్ట్ర కార్యదర్శి రమేష్, స్వప్న, స్థానిక కేజీబీవీ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

*దుగ్గొండి, నవంబర్ 15, ప్రభాతవార్త*

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కదారి భోగేశ్వర్ అన్నారు. మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో మంగళవారం పాఠశాల ఆవరణం ముందు టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్లేకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ అనే పదాలు ఉండవని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారన్నారు. కా ంట్రాక్టు ఔట్ సోర్సింగ్‌తో వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయుల హక్కులను సాధించుకోవాలంటే నిరంతరం ఉద్యమాలు చేయాలన్నారు. టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు దశల నిరసన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ నెల 26వ తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ఉంటుందన్నారు. డిసెంబర్ 3న స్కూల్ ఎడ్యూకేషన్ డైరెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ఉంటుందన్నారు. అందరు కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించి 27 రోజుల సాధారణ సెలువు కల్పించాలన్నారు. హెల్త్ కార్డులు బదిలీలు నిర్వహించాలన్నారు. ఈ




టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అజయ్‌బాబు, పూజరి మనోజ్‌గౌడ్, బెల్లం కొండ రమేష్, సురేష్, స్వప్న, మంజులలు పాల్గొన్నారు.

# శ్రీనివాసా చారి 80 జయంతి ఉత్సవాలు

*నెక్కొండ, నవంబర్ 15, ప్రభాతవార్త*

డింగిరి శ్రీనావాస చారి విద్యారంగంలో ఎనలేని సేవలందించిన నిరుపేద విద్యార్థులకు చేయూతను అందించారని,చిరకాల తెలంగాణ ఆంక్షను నెరవేర్చడంలో నెక్కొండ మండల జేఏసీ కన్వీనర్‌గా ఉద్యమాన్ని ఏకతాటి మీదికి తీసుకొచ్చి కీలక పాత్ర పోషించారు.పెద్దసారుగా ఊరు జనాలు గౌరవప్రదంగా పిలుచుకునే స్థాయికి ఎదిగినటువంటి గొప్ప మహానుభావులు డింగిరి శ్రీనివాసా చారి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమనీ సార్ ఆశయాలు ముందుకు కొనసాగించేందుకే 94-95 క్లాస్మేట్ ఆధ్వర్యంలో 80వ జయంతి ఉత్సవాలను జరపడ ం మా అదృష్టంగా భావించడం జరుగుతుందని 94-95 క్లాస్మేట్స్ తెలపడం జరిగింది.నెక్కొండ హైస్కూల్లో సార్ జయంతి సందర్భంగా రావి,వేప మొక్కలను నాటడం జరిగింది.అనంతరం 300 మంది విద్యార్థిని విద్యార్థులకు సారు జ్ఞాపకార్థం పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 94-95 క్లాస్మేట్స్ పలుసం రాజేందర్, రఫీ, కొయ్యేడి శ్రీనివాస్, పూర్ణచందర్, ప్రదీప్ ఏకాంబరం, పెద్దగొల్ల రమేష్, శ్రీనివాస్, కందిక చెన్న కేశవులు,



ఉపేందర్, డింగిరి శేష పవన్ కుమార్, జేఏసీ మాజీ యువజన నాయకులు కొణిజేటి భిక్షపతి, ఈదునూరి రమేష్, రమణ, నెక్కొండ ఉపసర్పంచ్ వీరభద్రయ్య, వార్డు సభ్యులు గాదె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపక్క అభివృద్ధి పనులు మరోపక్క రోడ్లు విధ్వంసం

## అడ్డుకున్న గ్రామస్తులు... అధికారుల పర్యవేక్షణ కరువు అంటున్న పలువురు...

*ప్రభాతవార్త- నల్లబెల్లి:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో పక్కా రోడ్లు ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసి పనులు కొనసాగిస్తుంటే కొంత మంది గుత్తేదార్లు ఓ పక్క అభివృద్ధి పనులు చేపడుతూ మరోపక్క భారీ వాహనాలతో గ్రామాల మధ్య ఉండే రోడ్లను



విధ్వంసం చేస్తున్న సంఘటన మండలంలోని లెంకాలపల్లి, నందిగామ గ్రామాల మధ్య చోటుచేసుకుంది. ఇరు గ్రామాల ప్రజల కథనం ప్రకారం ఇటీవల నల్లబెల్లి మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న తరుణంలో జాతీయ రహదారిపై నుండి రావాల్సిన రా మెటిరియల్ భారీ వాహనాలు నందిగామ, లెంకాలపల్లి ప్రధాన రహదారి గుండా రావడంతో ఆ రోడ్లన్ని విధ్వంసానికి గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇరు గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. దీంతో రోడ్లన్ని పూర్తిగా ధ్వంసమై ఇతర వాహనాలు వెళ్లడానికి సైతం వీలుకాకుండా ఉందని వారు వాపోయారు. ఇంత రోడ్లు విధ్వంసం జరుగుతున్నా సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువుపై ఆంతర్యం



ఏమిటని పలువురు పేర్కొంటున్నారు. దాదాపు పది రోజులుగా ఈ భారీ వాహనాలు రా మెటిరియల్‌తో జాతీయ రహదారిగుండా రాకుండా కేవలం గ్రామాలలో ఉండే రహదారుల వెంట రావడంతో పలు చోట్ల రోడ్లు ధ్వంసం కావడంతో ఆగ్రహించిన గ్రామస్తులు రెండు రోజులుగా అడ్డగించారు. ఏదేమైనప్పటికి అభివృద్ధి పేరుతో మిగతా రోడ్లు విధ్వంసం కాకుండా భారీ వాహనాలు జాతీయ రహదారి గుండా వచ్చి రామెటీరియల్‌తో అభివృద్ధి పనులు చేపట్టాలని దీనిని సాకుగా చూపి గ్రామాలలో ఉండే రోడ్లను విధ్వంసం కాకుండా కాపడటంతో పాటు విధ్వంసానికి కారకులైన గుత్తేదార్లు ద్వారా ఈ ఇరు గ్రామాల్లో ఉండే రహదారిని పక్కాగా నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన డిపో కొత్త సూపరిండెంట్ రాజబాబు

*నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*

ఆర్టీసి నర్సంపేట డిపో నూతన సూపరిండెంట్‌గా రాజబాబు మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. డీఎం కే. బాబునాయక్, డిపో మేనేజర్ కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో మనుగూరు డిపో నుండి బదిలీపై వచ్చి నర్సంపేట డిపో నూతన సూరిండెంట్‌గా హన్మకొండ పట్టణానికి చెందిన రాజాబాబు మంగళవారం పదవీబాధ్యతలు చేపట్టారు. రాజాబాబుకు పుష్పగుచ్ఛం అందించి డీఎం, ఉద్యోగులు శుభాకంక్షలు తెలియజేశారు. ఆరు నెలల క్రితం సూపరిండెంట్ శ్రీహరి పదవీ విరమణ చెందన ఈ స్థానం ఖాళీ ఏర్పడింది. శ్రీనివాస్, హరిప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ వీరారెడ్డి,



వీరాస్వామి, ఎస్‌వి.రెడ్డి, యాకుబ్‌రెడ్డి పాల్గొన్నారు.

## మాలల సంక్షేమం కోసమే జాతీయ మాలమహానాడు

నర్సింహులపేట,నవంబర్ 15,ప్రభాతవార్త

మాలల సంక్షేమం కోసమే జాతీయ మాలమహానాడు పనిచేస్తుందని మాలమహానాడు రాష్ట్ర పోలీట్‌భ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్ పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలో మాల కమ్యూనిటీహాల్‌లో



జాతీయ మాలమహానాడు మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దోమల ఉప్పలయ్య అధ్యతన వహించగా ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకంతో జనాభ దామాషా ప్రకారంగా మాలలకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.సంఘం బలోపేతానికి ప్రతి మాలబిడ్డ పనిచేయాలన్నారు .క్షేత్రస్థాయి నుండి జాతీయస్థాయి వరకు కమిటీల నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య,సీనియర్ నాయకులు గుండాల బిక్షం,తెలంగాణ మాలమహానాడు జర్నలిస్టు గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్,దాసు,నాయకులు వీరన్న,కొత్త వెంకన్న,నీరుడి సమ్మయ్య,యాకస్వామి,రిటైర్డు టీచర్ వెంకయ్య,గార యాకయ్య, ప్రవీణ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## సీఐటీయు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

బచ్చన్నపేట, నవంబరు15 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలో జరిగే సీఐటీయు జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయు మండల కన్వీనర్ అన్నెబోయిన రాజు కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం కట్కూరు, బండనాగారం గ్రామాల్లో హమాలీ కార్మికులను భవన నిర్మాణ కార్మికులను ఆటో కార్మికులను కలిసి కరపత్రాలు పంపిణీచేస్తూ దేశంలో మోడీ అధికారంలోకి వచినచన తరువాత ప్రభుత్వరంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేస్తూ కార్పోరేట్ కంపెనీలకు దేశసంపదను దోచిపెడుతూ కారినమకవర్గం ఇబ్బందులు పడేలా చేస్తున్నారని దుయ్యాబట్టారు. కార్మికుల హక్కులపై పోరాటం చేస్తున్న సీఐటీయు తృతీయ జిల్లామహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిద్ధిరాములు, కొమురయ్య, భాస్కర్, రఘు, బాలయ్య, శివలింగం పాల్గొన్నారు.



## కరాటేపోటీల్లో శ్రీబాలసరస్వతి విద్యార్థుల ప్రతిభ

బచ్చన్నపేట, నవంబరు15 ప్రభాతవార్త :

మండలంలోని శాతాపురం క్రాస్‌రోడ్డులోని శ్రీబాలసరస్వతి విద్యానికేతన్ విద్యార్థులు రెండవ అంతర్జాతీయ కరాటే పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారని పాఠశాల ఉపాధ్యాయులు, కరాటే మాస్టర్ బాలుకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమి ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో రెడ్‌స్టార్ కుంగ్‌ఫూ కరాటే ఇండియా తరుపున తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు శిరీష, అక్షయలు బంగారం పతకం సాధించగా రాధిక వెండి పతకం సాధించారని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను మాస్టర్ బాలుకుమార్, గ్రాండ్ మాస్టర్ వెంకట్‌బాబు, రవికుమార్, రాజన్న, రమేష్ అభినందించారు.




## నిరుపేద కుటుంబానికి రూ.2.50లక్షల ఎల్‌ఓసీ అందచేసిన నాగపురి

బచ్చన్నపేట, నవంబరు15 ప్రభాతవార్త :

మండలంలోని కొడ్వటూరు గ్రామానికి చెందిన నిరుపేద రజక కులానికి చెందిన వృత్తిరిత్యా డ్రైవర్‌గా జీవిస్తున్న మినాలపురం చంద్రమౌళి అనారోగ్యంతో కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా చికిత్సకు పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం కాగా, అట్టి విషయాన్ని చంద్రమౌళి సోదరుడు శ్రీనివాస్ తెరాస రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వెంటనే స్పందించిన నాగపురి కిరణ్‌కుమార్ చికిత్స నిమిత్తం రూ. 2.50లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించినట్లు తెలిపారు. అట్టి ఓల్‌ఓసీ పత్రాన్ని ఆస్పత్రిలో చంద్రమౌళి కుటుంబసభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో మినలాపురం శ్రీనివాస్, బి.ఉదయ్‌కుమార్, మల్లం శ్రీనివాస్, మల్లం సిద్దులు, పేట స్వామి, విజయలక్ష్మీ తదితరులు ఉన్నారు. కుటుంబ సభ్యులు సీఎం కేసీఆర్, నాగపురి కిరణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారానికి చొరవచూపాలి

జఫర్‌గడ్, నవంబరు15 ప్రభాతవార్త :

విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారానికి అధికారులు తక్షణమే చొరవ చూపాలని సీజీఆర్‌ఎఫ్ చైర్‌పర్సన్ సత్యనారాయణ గౌడ్ అన్నారు. మండలకేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు వినియోగదారులు సమస్యలను ఫోరం దృష్టికి తీసుకవెళ్లారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన విద్యుత్ నియంత్రీకరణలు మార్చడం, లో ఓల్టేజీ సరఫరాలో హెచ్చుతగ్గులు, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం నూతన సర్వీసు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, కేటగిరిమార్పు, సర్వీసు రద్దు తదితర సమస్యలపై వినియోగదారులు రాతపూర్వకంగా పిర్యాదు చేయడం జరిగిందని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఎలాంటి నష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా వారిపై ఫెనాల్టీ వేసి దానిని వినియోగదారులకు జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం మెంబర్‌లు తిరుమలరావు, చరణ్‌దాస్, నరేందర్, డీఈ హుస్సేన్‌నాయక్, ఏడీ సత్యనారాయణ, ఏఈ కొండా విశ్వ సాహితి, లైన్‌మెన్ అన్వర్‌బాషా పాల్గొన్నారు.



# ములుగు వార్త

## రక్తదానంతో ప్రాణాలను కాపాడండి

### ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొత్తపల్లి పోషన్న

ములుగు, నవంబర్ 15, ప్రభాతవార్త :

గత కొన్ని రోజులుగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న మధుమిత రామకిఇష్టాపూర్, నడికూడ మండలం అమ్మాయికి బి నెగిటివ్ రక్తం ప్రతి ననెల ఎక్కించాలనే సందేశం చూసిన ములుగు మండలం బరిగలాని పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న హన్మకొండలోని రెడ్ క్రాస్ సెంటర్‌లో రక్తదానం చేశారు. ఈ వ్యాధి సోకిన వారికి నిరంతరం రకన్తం అందిస్తూనే ఉండాలని బి నెగిటివ్ సామా న్యంగా దొరకదని ఆయన అన్నారు. కొత్తపల్లి పోషన్న ఇప్పటి వరకు 28 సార్లు రక్తదానం చేశారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు 16 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగి ఆరోగ్యవంతులు మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చునని పోషన్న తెలిపారు. నిత్యం రక్తదానం చేసిన వారు ఆరోగ్య ంగా ఉంటారని, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని ఆయన సూచించారు.




## దళిత బంధు జర్నలిస్టులకు వర్తింపజేయాలి

ములుగు, నవంబర్ 15, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలో రెండో విడత దళిత బంధు దళిత జర్నలిస్టులకు పారదర్శకంగా వర్తింపజేయాలని నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు నక్క రాజు ములుగు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణన ప్రభుత్వం పేఏద దళితులలో వెలుగులు నింపేందుకు దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. దళిత బంధు ఎంపికలో పేద దళితులకు అన్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఉచితంగా కోడె దూడల పంపిణీ

దంతాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో రైతులకు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా రైతులకు మంగళవారం ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాడిపెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పశువులకు వచ్చే లంపి వైరస్ వలన ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఒకవేళ లంపి వెరస్ సోకినట్లయితే రైతులు తెలంగాణ గోశాల ఫెడరేషన్ సంప్రదించితే ఆ వైరస్ నివారణకు ఆయుర్వేదిక్ మందులు ఖచ్చితంగా అందచేస్తామన్నారు. గోవుల నుండి వచ్చే పేడ మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించుకొని అధిక దిగుబడిని పొందవచ్చన్నారు. అట్లే పెస్టిసైడ్స్ వాడడం వలన భూమి సారవంతం దెబ్బతిని రానున్న భవిష్యత్తు తరాలకు విషపూరితమైన నేలను అందించిన వారమవుతామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల తారమ్మ, ఉపసర్పంచ్ రాము, గోశాల ప్రతినిధులు చందు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలులో
# ఇబ్బందులు లేకుండా చూడాలి

### జిల్లాలో 155 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
### రైతులు దళారులను నమ్మి మోసపోరాదు
### ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, నవంబర్ 15, ప్రభాతవార్త :**

వరి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్ సీజన్‌కు గాను కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై పౌర సరఫరాల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా సహకార శాఖ, గిరిజన సహకారం శాఖ అధికారులతో సోమవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 155 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, అలాగే జిల్లా వ్యాప్తంగా 1 లక్షా 95 వేల టన్నులు వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ధాన్యం కొనుగోలు చేయడానికి లక్ష్యం నిర్దేశించుకోగా అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద మాయిశ్చరైజ్ మిషన్లు,, ఎలాక్ట్రానిక్ కాంటాలు, నీటి సదుపాయంతో పాటు రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తరలించేందుకు గోనె సంచుల ఎలాంటి ఇబ్బంది



లేకుండా సరిపడా సంచులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా ఎప్పటికప్పుడు రవాణా చేయాలని, హమాలీలను అవసరమైన మేరకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు ఎలాంటి బాధ్యతా రాహిత్యంగా ఉండరాదని, మార్కెటింగ్ శాఖ అధికారులు, ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకలు తలెత్తినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ వై.వి గణేశ్, డిఎస్ఓ అరవింద్ కుమార్ రెడ్డి, డీఏఓ గౌస్ హైదర్, డిఆర్‌డీఓ నాగపద్మజ, జిసిసి మేనేజర్ ప్రతాప్ రెడ్డి, డిఎం శ్రీరాములు, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, డిసిఓ సర్దార్ సింగ్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు నిధులు లేక సర్పంచుల పరేషాన్

### కేంద్రం నిధులు రాక ఏడు నెలలు
### రాష్ట్రం నిధులు రాక 4 నెలలు
### చేసిన పనులకు బిల్లులు రాక తిప్పలు
### కుంటు పడుతున్న గ్రామాల అభివృద్ధి
### సిబ్బందికి వేతనాల చెల్లింపులో జాప్యం
### సర్పంచులకు పేరుకుపోతున్న అప్పులు




**ములుగు, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీలకు నిధులు లేక ఆయా గ్రామాల సర్పంచులు పరేషాన్ అవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 15 వ ఆర్థిక సంఘం నిధులు రాక 7 నెలలు కావస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు రాక నాలుగు నెలలు కావస్తుంది. అటు కేంద్రం నిధులు, ఇటు రాష్ట్రం నిధులు రాకపోవడంతో గ్రామాలభివృద్ధి కుంటుపడుతుంది. గతంలో చేసిన అభివృద్ధి పనులకు రావాల్సిన బిల్లులు రాకపోవడంతో సర్పంచులు నానా తిప్పలు పడుతున్నారు. విధిలేని పరిస్థితిలో అభివృద్ధి పనులు చేయాల్సి రాగా అప్పులు చేస్తూ పనులు చేయడంతో వడ్డీలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివరాలలోకి వెళితే.., రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం సుమారు 12 వేలు గ్రామ పంచాయతీలు ఉండగా ములుగు జిల్లాలో 173 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నిధులు ప్రతి నెల వచ్చేవి. అయితే గత ఏడు నెలలుగా కేంద్రం నుండి రావాల్సిన 15 వ ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతి నెల వచ్చే నిధులు రాకపోవడంతో అభివృద్ధి కుంటు పడుతుంది. ప్రతి నెల గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించలేకపోవడంతో సిబ్బంది సైతం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కేంద్రం నుండి వచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ స్వంతానికి వాడుకొని గ్రామపంచాయతీలకు ఇవ్వకుండా ఇబ్బందికి గురిచేస్తుందని నేరుగా గ్రామపంచాయతీ అకౌంట్‌లోకి డబ్బులు వేస్తామని ఇందుకుగాను ప్రత్యేకంగా బ్యాంకు అకౌంట్ తెరువాలని ఆదేశించడంతో ఆయా గ్రామాల సర్పంచులు మరో అకౌంట్ తీసి నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రతి నెల ట్రాక్టర్ బ్యాంక్ ఈఎంఐలు కట్టడం, కరంటు బిల్లులు చెల్లించడం, గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు చెల్లించలేక ఇబ్బందులపాలవుతున్నారు. విధిలేక బయట రూ. 3 నుండి రూ. 6 లు వరకు వడ్డీలకు తీసుకువచ్చి బయట ఇచ్చే వాళ్లకు ఇస్తున్నామని సర్పంచులు పేర్కొంటున్నారు. సర్పంచులు వారి ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక మదనపడుతున్నారు. చేసిన పనులకు బిల్లులు డ్రా చేసేందుకు రికార్డు ప్రకారం డిజిటల్ చెక్‌ను పంచాయతీ కార్యదర్శి జనరేట్ చేసి ఎస్టీఓకు సబ్మిట్ చేస్తే జిపి అకౌంట్ నుండి డెబిట్ అయితున్నాయి గాని వేయిటింగ్ ఫర్ గవర్నమెంట్ అప్రోల్ అని చూపెడుతుంది. జిపి అకౌంట్ నుండి కట్ అవుతాయ కాని పే అకౌంట్ లో జమకావడం కావడానికి సుమారు 3 నెలలు పడుతుంది. మేజర్ గ్రామపంచాయతీల జనరల్ ఫండ్ నుండి ఉన్న కొద్ది మొత్తాలను సిబ్బంది వేతనాలు, ట్రాక్టర్ ఈఎంఐ, కరంటు బిల్లుల చెల్లింపులకు డ్రా చేయాలన్నా కనీసం నెల రోజుల నుండి మూడు నెలలకు అకౌంట్‌లో పడుతున్నట్లు ఆయా గ్రామాల సర్పంచులు తెలిపారు. గ్రామపంచాయతి నిధులను విడుదల చేయాలని ఎన్నిసార్లు అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదని సర్పంచులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా గ్రామాలభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిధులను వెంటనే విడుదల చేయాలని సర్పంచులు కోరుతున్నారు.

### పంచాయతీ నిధులు విడుదల చేయాలి
### రామంజపూర్ సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి



గ్రామపంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నిధులు విడుదల చేయాలని రామంజపూర్ సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలకు నిధులు లేకపోవడంతో అభివృద్ధి చేయడంలో పలు ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. నిధులు రాకుండా గత ఏడు నెలల నుండి అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో పనులు చేయాలంటే భయం వేస్తుందని, ఇది వరకు చేసిన పనుల బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్న క్రమంలో పనులు చేయడానికి ముందుకు పోలేకపోతున్నామని ఆయన పేర్కొన్నారు.

# అయ్యప్పపై భక్తితోనే రూపాయలు ఆరు లక్షలు విరాళం

### ప్రముఖ వ్యాపారి మాదారపు చంద్రశేఖర్

**నర్సంపేట, ప్రభాతవార్త**



అయ్యప్పపై ఉన్న భక్తి వల్లనే తోటి భక్తులకు సేవ చేయాలనే లక్ష్యంతోనే ఈ సంవత్సరం రూపాయలు ఆరు లక్షల విరాళం ప్రకటించినట్లు ప్రముఖ వ్యాపార వేత్త అయ్యప్ప భక్తుడు మాదారపు చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ నర్సంపేట డివిజన్‌లో భక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో 2000 సంవత్సరంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయాన్ని నిర్మించాలనే లక్ష్యంతో తనవంతు సహాయంగా స్థల దాతగా ఉన్నానని అన్నారు. 22 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం 41 రోజులు స్వామి వారి పూజా కార్యక్రమాల్లో భాగస్వామ్యంగా ఉండటం తనకు ఎంతో ఆనంద దాయకమన్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప భక్తులు పెరుగుతున్న దృష్ట్యా ఆలయంలో సౌకర్యాలు కల్పించేందుకు ఎంతో కృషి చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం మహాన్నదాన కార్యక్రమానికి రూపాయలు ఒక లక్ష, రోజువారి భక్తులకు అన్నదానం చేసేందుకు గాను వంట చేసేందుకు ఆధునిక వసతులతో కూడిన వంటశాల షెడ్ నిర్వాహణ కోసం రూపాయలు ఐదు లక్షలు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. అయ్యప్పస్వామి కరుణతోనే తాను వ్యాపార రంగంలో రాణిస్తున్నానని భవిష్యత్‌లో కూడా భక్తుల సహాయార్థం కార్యక్రమాలు చేపడుతానని తెలిపారు.

# అక్రమ బెల్లం రవాణాపై ఉక్కు పాదం

### జిల్లా వ్యాప్తంగా గత కొన్ని నెలలుగా విస్తృత తనిఖీలు
### వరంగల్ ఎక్సైజ్ డిప్యూటి సూపరింటెండెంట్ ఆర్. నాగేశ్వరరావు



**మహబూబాబాద్ రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త:**

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని జనగాం, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్ ప్రాంతాలలో ఎక్సైజ్ శాఖ రాష్ట్ర కమీషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక విభాగాల ద్వారా గత కొన్ని నెలల నుండి విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగిందని వరంగల్ ఎక్సైజ్ డిప్యూటి సూపరింటెండెంట్ ఆర్. నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం జిల్లాలోని సీరోలు మండలం చింతపల్లి ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా నుండి అక్రమంగా లారీలో 60 వేల క్వింటాళ్ల నల్లబెల్లంతో పాటు సుమారు 300 కిలోల పట్టిక 100 లీటర్ల గుడుంబాను, కురవి మండలం టేకుల తండాకు చెందిన గుగులోతు అశోక్ అనే వ్యక్తి, లారీ డ్రైవర్ మహ్మద్‌లు తరలిస్తున్న క్రమంలో చింతపల్లి ప్రాంతం వద్ద ఎక్సైజ్ శాఖ, టాస్క్‌ఫోర్సు శాఖాధికారులు తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే మిగతా జిల్లాలలో కొంత గుడుంబా నిర్మూలన చేయడం జరిగిందని, జిల్లాలో ఇంకా చేయవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లారీని, నిందితులను అదుపులోకి తీసుకొని తహశీల్దారు ముందు హాజరుపర్చి రిమాండుకు తరలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. కిరణ్ కుమార్ నాయక్, సిఐలు రమేష్ చందర్, కృష్ణ, శ్రీనివాస్, ఎస్సైలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు
# అంకిత భావంతో విధులు నిర్వహించాలి

### జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్



**మహబూబాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త:**

జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తే గుర్తింపు లభిస్తుందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజల కోసం ఎల్లవేళలా సేవలు పని చేస్తూ వారికి నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. పోటీ పడి విధులు నిర్వహించి రివార్డులు, అవార్డులు పొందాలని, పోలీసు పథకాలు అందేవిధంగా డిజిపి మహేందర్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహిస్తే ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ రమణబాబు, సిఐలు మోహన్, సత్యనారాయణ, బాలాజి, పాల్గొన్నారు.

# ములుగు సన్ రైజర్స్ స్కూల్‌లో బాలల దినోత్సవం

### విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి
### విద్యార్థులు కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి
### ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని

**ములుగు, నవంబర్ 15, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలోని సన్ రైజర్స్ హైస్కూల్‌లో సోమవారం స్కూల్ డే, బాలల దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ పెట్టెం రాజు అధ్యక్షత వహించగా పాఠశాల చైర్మన్ వీరగంథం, ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, డిప్యూటీ డిఎండ్‌హెచ్ఓ డా. పోరిక రవిందర్, తెలంగాణ హైకోర్టు ఏజీపి మేకల గౌతం, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, సినిమా పాటల రచయిత చల్లూరి పూర్ణాచారి, ఎన్‌హెచ్ఆర్సీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మొగుళ్ల భద్రయ్య, వైస్ ప్రిన్సిపాల్ బల్గురి జనార్ధన్‌లు ముఖ్య




అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడుతూ చదవాలని, పాఠ్యపుస్తకాలలో ఉన్న విషయాలతో పాటు సమాజాన్ని కూడా చదవాలని అలా చదివినప్పుడే ఈ సమాజంలో మనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. కాగా బాలల దినోత్సవం సందర్భంగా ఆయన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఎస్ఆర్టీ కళాశాలలో నెహ్రూ జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త**

ముల్కనూర్ ఎస్ఆర్టి కళాశాలలో నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నెహ్రూ జయంతి వేడుక ఎస్ఆర్టీ ప్రిన్సిపల్ ఎదులాపురం మొగిలి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎన్ హనుమాన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం వారు మాట్లాడుతూ ఇష్టపడి కష్టపడి చదివితే భవిష్యత్తుకు బంగారు బాట అని విద్యార్థులు క్రమశిక్షణతో సత్ప్రవర్తనతో విద్యాభ్యాసం చేస్తే ఉన్నత శిఖరాలకు చేరుతారన్నారు. అనంతరం కళాశాలలో ప్రతిభలు కనబర్చిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సూపర్‌స్టార్ కృష్ణ మృతి తెలుగు జాతికి తీరని లోటు

## -వరంగల్ తూర్పు ఎమ్మెల్యే

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

ప్రముఖ చలనచిత్ర నటుడు, నిర్మాత సూపర్‌స్టార్ కృష్ణ (గట్టమనేని శివరామ కృష్ణమూర్తి) మంగళవారం అనారోగ్యంతో మరణించడం పట్ల తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, జిల్లా టీఆర్ఎస్ నాయకులు గందె కల్పన నవీన్ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు చిత్ర రంగంలో ఆధునికతను జోడించి విభిన్న కుటుంబ కథా చిత్రాలతో పాటు ప్రజలకు సామాజిక స్పృహ కల్పించే చిత్రాలలో నటిస్తూ కృష్ణ తెలుగువారి మనసును దోచి ఎందరో అభిమానుల ఆధరణ పొందారని, అందుచేతనే అతన్ని అభిమానులు సూపర్‌స్టార్‌గా పిలుచుకునేవారని సినీ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న కృష్ణ మృతి యావత్ తెలుగుజాతికే కాకుండా చలన చిత్ర రంగానికి తీరని లోటని ముఖ్యంగా దు:ఖ సాగరంలో ఉన్న కృష్ణ కుటుంబ



సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, గందె కల్పన నవీన్ తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# అంగరంగ వైభవంగా వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**



గ్రేటర్ వరంగల్ జిల్ల తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్‌లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 4 గంటలకు మహా అగ్నిగుండం కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు స్వామి వారి చరిత్రను జంగమ సమాజ సేవవారు భక్తులకు వివరించడం జరిగింది. ఈ అగ్ని గుండము కార్యక్రమంలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అగ్ని గుండంలో నడిచి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమాల్లో శ్రీ గోవింద రాజుల గుట్ట వాస్తవ్యులు టీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్ కుమార్ 27వ డివిజన్ కార్పోరేటర్ చింతాకుల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కాసం షాపింగ్ మాల్స్ అధినేత కాసం ఓం నమ: శివాయ విచ్చేయగా, కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ జారతి రమేష్, గోవింద రాజుల స్వామి ఆలయ ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, స్థానిక పెద్దలు, యువత, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# కెవికెలో కిసాన్ మేళా ప్రదర్శన

**మామునూర్ నవంబర్ 15ప్రభాతవార్త:**



ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్దానం వరంగల్ వారు నిర్వహించిన మధ్య తెలంగాణ స్థాయి కిసాన్ మేళాలో మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం వారు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శనలో ముఖ్యంగా పీవీ నరసింహరావు పశు వైద్య విశ్వవిద్యాలయం రూపొందించిన రాజశ్రీ కోళ్లను, ప్రాతీంయ కనిజ లవణ మిశ్రమాన్ని నెల్లూరు బ్రౌన్ పొట్టేలను ప్రదర్శిడం జరిగింది. అదే విధంగా మా రైతులకు అవసరమైన సూపర్ నేపైర్ట్, స్వీట్ పొటాటో అజోల్ల వాటిపైన సందర్శకులకు శాస్త్ర వేత్తలు వివరించడం జరిగింది. అదేవిధంగా కృషి విజ్ఞాన కేంద్రంలో అమలవుతున్న వివిధ రకాల టెక్నాలజీస్ ని కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా రైతులకు వివరించడం జరిగింది. ఈ సందర్బంగా రైతులు ఎక్కువగా పేరటి తోటలలో పెంచుకునే రాజశ్రీ కోళ్లపైన ఎక్కువగా శ్రద్ధ చూపించడం జరిగింది. పశు గ్రాసాలు అయినటువంటి సూపర్ నేఫియర్ పైన ఎడ్జీలు సర్ వాటిపైన కూడా చాలా మటుకు రైతులు శ్రద్ధచూపడం జరిగింది. ఈ ప్రదర్శనలో కెవికె శాస్త్ర వేత్తలు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా. రాజన్న, సేద్యం శస్త్రవేత్త డా.సౌమ్య, సస్యరక్షణ శాస్త్ర వేత్త రాజు, వెటర్నరీ శాస్త్రవేత్తలు శాస్త్రం కిరణ్, చేపల శాస్త్రవేత్త గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్ఆర్ కెఎస్ జనరల్ బాడి మీటింగ్

**మామునూర్ నవంబర్ 15ప్రభాతవార్త:**

బిఎన్ఆర్‌కెఎస్ సంఘం యొక్క జిల్లా జనరల్ బాడి మీటింగ్ ను హన్యకొండ జిల్లా అధ్యక్షుడు మూలవీర నర్సింహులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పంకెర్ల కుమార స్వామి హజరై మాట్లాడుతూ రాష్ట్ర కమీటి అదేశం మేరకు రాష్ట్ర సంఘ నాయకులు కీర్తిశేషులు మల్లేషం ను గుర్తు చేస్తూ ఐదు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం హన్మకొండ జిల్లా కమిటీ సమావేశంలో సంఘ సమస్యలు, కార్మికుల పనేల కొరత, బాగోగులు తెలుసుకోవాడం జరిగింది. అలాగే సంఘనికి సంబంధించిన కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్వి ఎండి అజమొద్దీన్,



జిల్లా ఉపాధ్యక్షుడు బొంకూరి అయిలయ్య జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల బిక్షపతి, తాటికాయల శంకర్, జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గోన్నారు.




# అన్నదానంకు ఆర్థిక సహాయం

**భీమదేవరపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త**



భీమదేవరపల్లి మండల అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం కోసం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మంగళవారం భీమదేవరపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు నిత్యఅన్నదానం కోసం కావేరీ సీడ్స్ జనరల్ మేనేజర్ సుమన్ రావు రూ. లక్ష విలువచేసే వంట సామాగ్రి 10 క్వింటాల బియ్యం ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. నిత్య అన్నదాన కార్యక్రమం ఈనెల 20 నుంచి జనవరి 10 వరకు భీమదేవరపల్లి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అయ్యప్ప స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుశనిగరం సదానందం సీడ్స్ వ్యాపారవేత్త చేరాల తిరుపతి తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ముల్కనూర్‌ను సందర్శించిన మలావి దేశ ప్రతినిధులు

**భీమదేవరపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త**



ముల్కనూర్‌లో ప్రసిద్ధిగాంచిన వ్యవసాయ బ్యాంకు మహిళా డైరీని మలావి దేశ ప్రతినిధులు సందర్శించారు. మంగళవారం ముల్కనూర్ వ్యవసాయ బ్యాంకును అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా డైరీని మేనేజర్ మారుపాటి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మలావి దేశ ఇండస్ట్రీ ట్రేడ్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ లింబకానీ వాయి మలావి దేశ ప్రభుత్వ రంగ ఇంకిబెటర్ ప్రతినిధులు గ్రిడ్జ సంస్థ సుహాసిని ఆక్సిస్ లవ్లీ వుడ్స్ ప్రతినిధులైన మొనాలిన సాల కిషోర్లు సందర్శించారు.

# శ్రీమాత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్ కరీమాబాద్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీమాత స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 33వ డివిజన్ కార్పోరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించగా సుమారు 300 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ముద్దసాని మల్లిక, ప్రధాన కార్యదర్శి నన్నపునేని సంజీవరావు, ఉపాధ్యక్షులు మాడిశెట్టి రాజేశ్వరరావు ముద్దసాని శ్రీనివాస్ కోశాధికారి కొత్తగట్టు కళ, కార్యదర్శులు విద్యాదేవీ, రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## నాయిబ్రాహ్మణుల పొట్టకొడుతున్న రిలయన్స్‌సంస్థలు

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు15 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో రిలయన్స్ సంస్థలు ఏర్పాటుచేస్తున్న సెలూన్‌షాపులను రానివ్వవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ స్టేషన్‌ఘన్‌పూర్



డివిజన్‌కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు కొలిపాక వేణు ఆధ్వర్యంలో రిలయన్స్‌సంస్థల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కొలిపాక సతీష్ పాల్గొని మాట్లాడుతూ రిలయన్స్ సంస్థలు సెలూన్‌షాపులు రాష్ట్రంలో ఏర్పాటుచేసి నాయిబ్రాహ్మణుల పొట్టకొట్టవద్దని కోరారు. ఇప్పటికే తమ కుటుంబాలు పోషించలేక రూం కిరాయిలు కట్టలేక అప్పులబాధ వలన నాయిబ్రాహ్మణులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయన్నారు. గతంలో కూడా ఉమ్మడి రాష్ట్రంలో రిలయన్స్‌సంస్థలు సెలూన్‌షాపులు పెట్టడానికి ప్రయత్నం చేయగా దివంగత సీఎం వైఎస్ఆర్ వాటిని రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకున్నారని గుర్తుచేశారు. నాయిబ్రాహ్మణులు చాలా నిరుపేద కుటుంబాలకు చెందినవారని, ఈ చర్యవల్ల అనేక కుటుంబాలు రోడ్డుపాలు అవుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాటిని రాష్ట్రంలోకి రాకుండా చూడాలని, కరోనా వచ్చినప్పటి నుంచి వ్యాపారాలు నడవక కనీసం రూము కిరాయి కట్టలేని పరిస్థితి నెలకొందన్నారు. రిలయన్స్ సంస్థలు రాకుండా ప్రభుత్వం అడ్డుకుని రాష్ట్రంలోని నాయిబ్రాహ్మణులను కాపాడాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలిపాక సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంపాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కుంబోజు గౌరీష్; ఐలయ్య, రాగయ్య, శంకర్, రాము, నరేష్, శ్రీనివాస్, రమేష్, రాజయ్య, మహేందర్, ప్రశాంత్, రవి, బాలరాజు, రాజు, నవీన్, శివ, వెంకటేశ్, వీరేష్, సురేష్ పాల్గొన్నారు.

## మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడిగా ముప్పిడి సాంబ

*రఘునాథపల్లి, నవంబరు15 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండల ఫోటోగ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్‌బిబి ఫంక్షన్‌హాల్‌లో నూతన అధ్యక్షుడిగా ముప్పిడి సాంబను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా బిట్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా గంధ్ర నవీన్, కోశాధికారిగా గందె ప్రదీప్, ఆర్గనైజర్‌గా చేపూరి రాజు, సలహాదారులుగా కుర్రమణిరాజ్, మండల గౌరవ అధ్యక్షులుగా ముసిపట్ల నాగమౌళిని ఫోటోగ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ముప్పిడి సాంబ మాట్లాడుతూ మండల యూనియన్ హక్కులపై పోరాడుతానని అనానరు. తనపై నమనమకంతో బాధ్యతను అపనపగించి మండల ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యులకు, జిల్లా అధ్యక్షులకు, జిల్లా కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షులు కొన్నె సతీష్, రాసమల్ల యాకస్వామి, వంగపల్లి సోమరాజు, మండల కుటుంబ భరోసా కన్వీనర్ కొయ్యడ రాజు, శరత్, సతీష్; ఉపేందర్, రాజు, చొప్పరిరాజు, రమేష్, శ్రీనివాస్, ఎం.రమేష్, జి.శ్రీనివాస్, సతీష్, పి.మహేష్, అరవింద్, హరీష్, మంజులేకర్, సాయి, శరత్, రహీం, ప్రశాంత్ పాల్గొన్నారు.



## రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచాలి

### -వరంగల్ పోలీస్‌కమిషనర్ డా.తరుణ్‌జోషి

*జనగామ టౌన్, నవంబరు15 ప్రభాతవార్త :*

జనగామ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు ఆరాతీయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్‌జోషి అధికారులకు సూచించారు. వెస్ట్‌జోన్ పరిధిలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ డివిజనల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ప్రత్యేక నేర సమీక్ష నిర్వహించారు. జనగామ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఈ సమావేశంలో ముందుగా రెండు డివిజన్ల పోలీసుల పనితీరు, నమోదైన కేసులు, వాటి ప్రస్తుత స్థితిగతులపై పోలీస్‌కమిషనర్ సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ల పరిధి లో రౌడీషీటర్లపై పోలీస్‌కమిషనర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రౌడీషీటర్ల ప్రస్తుత స్థితిగతులతోపాటు వారు ఇటీవలకాలంలో వారిపై ఏమైనా కేసులు నమోదు అయ్యాయా వారి ప్రస్తుత నివాసం, వారి ఆదాయ వనరులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అధికారులు నేరాలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవడం అవసరమని, ఇందుకోసం ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, విజుబుల్ పోలీసింగ్ ద్వారా శాంతి భద్రతలపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని, పగలు, రాత్రిళ్లు పెట్రోలింగ్ నిర్వహించే పోలీస్ అధికారులు గతంలో నేరాలకు పాత నేరస్తులను తనిఖీ చేయాలని, అదేవిధంగా ప్రజలకు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించడంతోపాటు మత్తు పదార్థాలు వినియోగించడం వాటిని విక్రయించడం వలన అనర్థాలను ప్రజలకు వివరించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. సమావేశంలో వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం, జనగామ, ఘన్‌పూర్ స్పెషల్‌బ్రాంచ్ ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, రఘుచందర్, తిరుమల్, జనగామ పట్టణ ఇన్‌స్పెక్టర్ ఎలబోయిన శ్రీనివాస్, జనగామ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, ఘన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, సీసీఆర్‌బి ఇన్‌స్పెక్టర్ రమేష్, ఏఓ ఇషాక్‌తోపాటు స్టేషన్ ఎస్ఐలు పాల్గొన్నారు.



## నాయీబ్రాహ్మణులకు న్యాయం చేయాలని నిరసన

*జనగామ టౌన్, నవంబరు15 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో రిలయన్స్ సంస్థలు ఏర్పాటుచేస్తున్న సెలూన్‌షాపులను రానివ్వవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ జనగామ జిల్లాకేంద్రంలో నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లెల్ల గణేష్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్ ఆధ్వర్యంలో రిలయన్స్‌సంస్థ అధినేత చిత్రపటానికి చెప్పులతో నిరసన వ్యక్తంచేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రిలయన్స్ సంస్థలు సెలూన్‌షాపులు రాష్ట్రంలో ఏర్పాటుచేసి నాయీబ్రాహ్మణుల పొట్టకొట్టవద్దని కోరారు. ఇప్పటికే తమ కుటుంబాలు పోషించలేక రూం కిరాయిలు కట్టలేక అప్పులబాధ వలన నాయిబ్రాహ్మణులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయన్నారు. గతంలో కూడా ఉమ్మడి రాష్ట్రంలో రిలయన్స్‌సంస్థలు సెలూన్‌షాపులు పెట్టడానికి ప్రయత్నం చేయగా వాటిని రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకున్నారని గుర్తుచేశారు. నాయీబ్రాహ్మణులు చాలా నిరుపేద కుటుంబాలకు చెందినవారని, ఈ చర్యవల్ల అనేక కుటుంబాలు రోడ్డుపాలు అవుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాటిని రాష్ట్రంలోకి రాకుండా చూసి నాయీబ్రాహ్మణులను కాపాడాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అరిగెల శ్రీరాములు, నాయకులు ప్రభాకర్, లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, వేణు, అశోక్,భిక్షపతి, లింగం, భాస్కర్, రాజు, అఖిల్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపట్ల ఆసక్తి కనబరుస్తున్నారు

*లింగాలఘణపురం, నవంబరు15 ప్రభాతవార్త :*

ప్రస్తుతం మండలంలో 600ఎకరాల వరకు సాగుకొరకు దరఖాస్తు చేయడం జరిగింది. ఆయిల్‌ఫామ్ సాగుకొరకు రైతులకు ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తుందని, ఆయిల్‌ఫామ్ సాగు ద్వారా నాలుగు సంవత్సరాల నుంచి 30సంవత్సరాల వరకు నిరంతర దిగుబడి సాధించవచ్చునన్నారు. ఉద్యానశాఖ ద్వారా నాలుగు సంవత్సరాల వరకు ఆయిల్‌ఫామ్ సాగుకు సంబంధించిన ఎరువులు, అంతరపంటల కొరకు రాయితీ ఇస్తుందన్నారు. నెల్లుట్ల గ్రామంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి ఫీల్డ్‌లో మొక్కలు నాటడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ జిల్ల అధికారి లత,వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగుచేస్తున్న రైతులు పంటను పరిశీలించి తగిన సలహాలు ఇవ్వడం జరిగింది. మూడుసంవత్సరాలకే ఎకరం ఆయిల్‌ఫామ్‌కి గాను 2100 అంతరపంటలకు గాను 2100 ప్రతీసంవత్సరం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఆయిల్‌ఫామ్ పంట ద్వారా సంవత్సరానికి ఎకరానికి లక్షన్నర రూపాయల వరకు ఆదాయం పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వర్లు, హెచ్ఓ దీరజ్, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్‌రెడ్డి, ఏఈవో అపూర్వ, రైతుకోఆర్డినేటర్ సుధీర్, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుకొరకు ఆసక్తిగల రైతులు ప్రశాంత్‌రెడ్డి ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ అధికారిని 9100215730 నంబర్‌ను సంప్రదించాలన్నారు.



## కేజీబీవీల్లో సౌకర్యాలు విస్మరించిన ప్రభుత్వం

### -సమస్యల పరిష్కారానికి మూడంచెల పోరాటం

*బచ్చన్నపేట, నవంబరు15 ప్రభాతవార్త :*

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) టీచర్లు శ్రమదోపిడికి గురవుతున్నారని, సమాన పనికి సమానవేతనం అనే సుప్రీంకోర్టు నిబంధన అమలుచేయాలని, ఇతర గురుకుల టీచర్లతో సమానంగా పేస్కేల్ వర్తింపచేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బందారపు లక్ష్మయ్య డిమాండ్‌చేశారు. మండలంలోని కేజీబీవీలో జరిగిన నిరసన ప్రదర్శనలో లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ కేజీబీవీ టీచర్లు అతితక్కువ వేతనాలతో అతి ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని అన్నారు. 8నుంచి 12వ తరగతులకు విస్తరించిన ప్రభుత్వం సౌకర్యాలు మాత్రం విస్తరించకపోవడం వల్ల విద్యార్థులు టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఉదయం సాయంత్రం పాఠశాల ముందు ఫోటో దిగి పంపాలన్న ఆదేశ్వాలను అధికారులు విరమించుకోవాలని కోరారు. బోధన, బోధనేతర సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి సర్వీస్, సెలవునిబంధనలను రూపొందించాలని డిమాండ్‌చేశారు. కేజీబీవీ సమస్య సాధనకోసం ఈనెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించనున్న నిరసన ప్రదర్శనలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహ్మద్ అంకుషావలి, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్, మహంకాళి యాదగిరి, ఎన్.మహేందర్‌రెడ్డి, కె.హన్మంతరావు, ఎం.అంబదాస్, కేజీబీవీ ఉపాధ్యాయ బృందం చైతన్య తదితరులు పాల్గొన్నారు.

**-పాలకుర్తిలో..:**

కేజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేస్తామని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ముందు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు శేష గిరిరావు, దయాకర్‌రెడినడ, మండలశాఖ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, ఉపాధ్యాయ బృందం రజిత, సంధ్య పాల్గొన్నారు.



# కాటారంలో క్రీడా ప్రాంగణం మంజూరు చేయాలి

**-జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన క్రీడాభిమానులు**

కాటారం, నవంబర్ 15, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో క్రీడా ప్రాంగణం మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు మంగళవారం కాటారం మండలకు చెందిన క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రజాప్రతినిధులు వినతిని సమర్పించారు. కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, మల్హర్ రావు, పలిమెల 5మండలాలకు ప్రధాన కూడలి, నిత్యం క్రీడాకారులు, క్రీడాభిమానులు విద్యలయాల ఉపాధ్యాయ బృందాలు, వివిధ ఉద్యోగాలకు పోటీపడే అభ్యర్థులతో మండలకేంద్రం నిరంతరం రదీందరగా ఉంటుందని వినతిలో పేర్కొన్నారు. అదేవిధంగా 5మండలాల నుండి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడాకారులు వివిధ క్రీడా పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిన, జిల్లా పేరును కీర్తిని



చాటుతున్నట్లు తెలిపారు. ఎంతోమంది యువత ఉత్సాహంతో జిల్లా స్థాయి క్రీడా పోటీలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. కాగా క్రీడాకారులకు సాధన చేయుటకు గానీ, క్రీడా పోటీలు నిర్వహించుటకు గానీ సరైన క్రీడా ప్రాంగణం లేకపోవడంతో ఔత్సాహిక క్రీడాకారులకు, క్రీడాభిమానులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని అన్నారు. కాటారం గ్రామ పంచాయతీలో ఉన్న తిమ్మనకుంట శిఖం భూమిని క్రీడా మైదానానికి ఇస్తే అందరికీ అందు బాటులో ఉంటుందని, తిమ్మన్న కుంట అన్యక్రాంతం కాకుండా ఉంటుందని, ప్రస్తుతం ఖాళీగా ఉండడం వలన ఆక్రమణకు గురౌతున్నదని పేర్కొన్నారు. కావున కాటారం మండల కేంద్రంలో మిని స్టేడియం (క్రీడా ప్రాంగణం)కు స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ద్వారా నేరుగా విన్నవించారు. వినతిని అందించిన వారిలో ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, క్రీడాభి మానులు చల్ల నారాయణ రెడ్డి, పంతకాని సమ్మయ్య, నాయిని శ్రీనివాస్, చీమల రాజు, చీమల సందీప్, కొట్టె సతీష్, రామిళ్ల రవి, మాచర్ల రాజు, పున్నం సుమన్,కడారి విక్రమ్, కడారి శేఖర్, మంత్రి నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఫోటో ఎక్స్పో పోస్టర్ల ఆవిష్కరణ

మహాముత్తారం, నవంబర్ 15, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రంలో మంగళవారం ఫోటోగ్రఫీ అండ్ వీడియో గ్రాఫర్స్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎండి రఫీ ఆధ్వర్యంలో ఫోటో ఎక్స్పో పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈనెల 18, 19, 20తేదీలలో హైదరాబాద్‌లో జరిగే ఫోటో ఎక్స్పో కార్యక్రమాలకు హజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రోహన్, మహబూబ్ పాషా, భూపాలపల్లి కార్యవర్గ సభ్యులు, మహాముత్తారం ఫోటోగ్రాఫర్స్ తాళ్లపెల్లి సుధాకర్, ఎండి సాజ్, ఎండి గులాం పాషా, గజ్జెల నరేష్, నాగరాజు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మొగుళ్లపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



ఆర్టీసీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బలుగురి తిరుపతి రావు అన్నారు. మంగళవారం మండలంలోని రంగాపురం గ్రామంలో ఆర్టీసీ అందిస్తున్న సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పరకాల డిపో మేనేజర్ బివికె మూర్తి మాట్లాడుతూ..ఆర్టీసీ అనేక రకాల సేవలు అందిస్తుందని సేవా కార్యక్రమాలపై మరింత అవగాహన కలిగించడానికి ప్రజల వద్దకే ఆర్టీసీ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆర్టీసీలో సురక్షితమైన ప్రయాణం ఉంటుందని, ఆర్టీసిని ఆదరించాలని కోరారు. ప్రతి రోజు వివిధ పనుల నిమిత్తం పట్టణ ప్రాంతానికి వెళ్లడం జరుగుతుందని, రాత్రి వేళలో బస్సు సౌకర్యం ఉండే విధంగా చూడాలని సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు డిపో మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లగా స్పందించిన మేనేజర్ వారం రోజుల్లో సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వైనాల ప్రియాంక, శివకుమార్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ ఆర్కే కుమారి, తిరుపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలుపై కమిటీ సభ్యులకు అవగాహన

రాయపర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త

ఐకేపి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వానాకాలం వరి ధాన్యం కొనుగోల్లపై నిర్వాహకులకు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్‌డీవో మట్లపల్లి సంపత్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో టెకెను గన్ని బ్యాగ్సు అందించి లారీల కొరత లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్, ఫ్యాక్స్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఏడీఆర్‌డీవో సెర్ప్ జీ. శ్రీనివాస్, ఎంపిడివో జి.కిషన్, ఏపీఎం అశోక్, సీసీలు, సీఏలు మహిళా సంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళ యువతిలకు స్వయం ఉపాధి శిక్షణ

సంగెం, నవంబర్ 15, ప్రభాతవార్త

భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 30 రోజుల శిక్షణ కాలంలో మహిళా యువతిలకు వారి స్వయం ఉపాధి కోసం మగ్గం వర్క్‌లో శిక్షణ ఈ నెల 21న ఎస్‌బీఐ ఆర్‌ఎస్‌ఇలో యందు ప్రారంభం అవుతుందని స్వయం శిక్షణ సంస్థ జిల్లా డైరెక్టర్, ఎం. మాదూరి తెలిపారు. శిక్షణ పొందు అభ్యర్థులు, వరంగల్ రూరల్, అర్బన్ జయశంకర్ భూపాలపల్లి జనగాం, ములుగు, మహబూబాద్ జిల్లాల అభ్యర్థులు మాత్రమే ఈ నెల 19 లోగా హసన్‌పర్తి మండలం అడ్రస్‌లో ధరఖాస్తు చేసుకోవల్సిందిగా ఆమే కోరినారు. వయోపరిమితి 18 నుంచి 45 సంవత్సరాలు గల అభ్యర్థులు తెలుగులో చదవటం రాయడం వస్తే చాలన్నారు. ప్రస్తుత విద్యార్థులు అనర్హులుగా పరిగణించబడతారని తెలుపు రేషన్ కార్డు, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్, విద్యార్హత, జిరాక్స్‌లు, 4 పాస్ ఫోటో సైజు ఫోటోలు నేరుగా సంస్థ కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి సదుపాయం కల్పించబడునని పూర్తి సమాచారం కోసం 9704056522, 9849307873 సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పొందాలని మాదూరి కోరారు.

## మొదటి వార్షికోత్సవ విద్యార్థులకు ఇండక్షన్ ప్రోత్సాహ కార్యక్రమం

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్




గ్రేటర్ వరంగల్ మహానగరంలోని సీకేఎం కళాశాలలో మంగళవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలు కుతూ కళాశాలగొ ప్పతనం గతంలో చదువుకున్న టువంటి పూర్వ విద్యార్థులు ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించారని సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని మీరు కూడా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, రేపటి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ కళాశాలలో ఉన్నటువంటి అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని వారిని కోరడం జరిగిందని కళాశాల సెక్రెటరీ డాక్టర్ చందా విజయ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశిధర్ రావు, చందా శ్రీకాంత్, వైస్ ప్రిన్సిపల్ ధర్మారెడ్డి, జి. మోహన్, జీకే కుమార్, రాజశ్రీ, సునీత, కెప్టెన్ డాక్టర్ పి. సతీష్ కుమార్, రమేష్, శ్రీనివాస్, వివిధ విభాగాదిపుతులు తెలిపారు సుమారు 450 మంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పోడుసాగులో ఉన్న వారికి హక్కు పత్రాల కోసం సర్వే

**-యఫ్ఆర్‌సి కమిటీ ఆధ్వర్యంలో గ్రామాల్లో సభలు**

**-సాగులో లేని వారి దరఖాస్తులను రిజెక్ట్ చేసిన అధికారులు**

కాటారం, నవంబర్ 15, ప్రభాతవార్త



జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్ సోమవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా యఫ్ఆర్‌సి కమిటీ ఆధ్వర్యంలో గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి సర్వే చేయాలని ఆదేశించారు. కాగా మంగళవారం కాటారం మండలంలోని బస్వాపూర్, నస్తూర్‌పల్లి, గుడూరు, వీరాపూర్, ఆదివారంపేట ఐదు హాబిటేషన్‌లలో యఫ్ఆర్‌సి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సభలను నిర్వహించి సర్వే చేసిన దరఖాస్తుల వివరాలు చదివి వినిపించి తీర్మాణాలు చేశారు. పోడు హక్కుల చట్టం 2005ననుసరించి 13డిసెంబర్ 2005కన్నా ముందు పోడు చేసుకొని సాగులో ఉన్న వారికి హక్కు పత్రాలను ఇవ్వడం కోసం సర్వే చేసినట్లు తెలిపారు. 5హబిటేషన్‌లలో వీరాపూర్‌లో మాత్రం ముగ్గురు రైతులు అర్హత కలిగి ఉన్నందున వారి ప్రతిపాదనలు జిల్లా కమిటీకి పంపించారు. మిగతా అన్ని దరఖాస్తులు సాగులో లేనందున రిజెక్ట్ చేసినట్లు పేర్కొన్నారు. గ్రామ సభలలో సంబంధిత యఫ్ఆర్‌సి కమిటీ చైర్మన్, సభ్యులు సర్పంచ్‌లు, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ఎఫ్‌డిఓలు, ఎఫ్ఆర్ఓలు, యంపిఓ, పంచాయత ఈకార్యదర్శులు, యఫ్‌బిఓలు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# బెస్ట్ సింగర్ జాతీయ అవార్డును అందుకున్న చందర్‌రావు

*భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన బండెల చందర్‌రావు బెస్ట్ సింగర్ జాతీయ అవార్డును అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమీ ఆద్వర్యంలో ప్రతి ఏటా దేశంలోని కవులు, రచయితలు, ఉద్యమకారులు, సామాజిక సేవా కార్యక్రమాలతో ఇతర రంగాల్లో రాణిస్తున్న వారిని గుర్తించి అవార్డులను ప్రధానం చేయటం జరుగుతున్నది. ఇందులో భాగంగా భూపాలపల్లి సింగరేణి పరిశ్రమలో సింగర్‌గా రాణిస్తున్న బండెల చందర్‌రావు నేషనల్ సింగర్ అవార్డుకు ఎంపికయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా భూపాలపల్లి ఏరియాలో హెడ్ ఓవర్‌మెన్‌గా పనిచేస్తున్న బండెల చందర్‌రావు ప్రస్తుతం గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో ట్యూటర్‌గా పనిచేస్తున్నారు. చిన్ననాటి నుండి పాటలపై ఆసక్తి కలిగిన చందర్‌రావు పాటలు అంటే ప్రాణంగా భావించి అనేక కార్యక్రమాల్లో తమ పాటలను వినిపించి బేష్ అనిపించుకున్నాడు. సింగరేణి, కోలిండియాతో పాటు ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వహించిన కార్యక్రమాల్లో తమ గళం విప్పి అవార్డులను సొంతం చేసుకున్నారు.




గుర్తించిన బిఎస్‌ఏ వారు జాతీయ అవార్డుకు ఎంపికచేశారు. కాగా డిల్లీలో ఈనెల 13న జరిగిన ఆలిండియా బహుజన రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో సామాజిక వెత్త, రాజ్యసభ సభ్యులు డాక్టర్ హనుమంతయ్య, బీఎస్‌ఏ జాతీయ అద్యక్షుడు నల్ల రాధాక్రిష్ణ, డిల్లీ ఎంఎల్ఏ విషేస్ రవి, డాక్టర్ సుబ్రమణ్యం చేతుల మీదుగా బండెల చందర్‌రావు బెస్ట సింగర్ అవార్డును అందుకున్నారు. దేశంలోని 26 రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ హాజరు కాగా అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో డిల్లీ బిఎస్‌ఏ అద్యక్షుడు మున్వీర్‌సింగ్ అచ్చా, నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జయలలిత, తెలంగాణ రాష్ట్ర అద్యక్షుడు ఎంఎం గౌతమ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మల్లోజు సత్యనారాయణచారి, బండెల చందర్‌రావు, బడితెల సమ్మయ్య, వల్వోజు సదానందంచారి, మామిడి శ్రీధర్ , మాతంగి రమేష్, గూడెల్లి యాకయ్య చందర్‌రావుకు అభినందనలు తెలిపారు.

## 22వ వార్డులో పారిశుద్ధ్య పనుల పరిశీలన

*భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 22వ వార్డు లక్ష్మీనగర్, హనుమాన్‌నగర్‌లో మంగళవారం పారిశుద్ధ్య పనులను కౌని ్సలర్ ముంజాల రవీందర్‌గౌడ్ పరిశీలించారు. వార్డులలో గల సైడు కాల్వల వద్ద మలేరి యా, డెంగ్యూ వ్యాదులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లిపించారు. సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ నవీన్, చిరంజీవి, రాజు, పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జీఎస్సార్

*భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలం కమలాపూర్, దూదేకులపల్లి గ్రామాల్లో మంగళవారం మృతుల కుటుంబాలను నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. కమలాపూర్ గ్రామంలో అజ్మీర లక్ష్మి, దూదేకులపల్లి గ్రామంలో గుమ్మడి సమ్మయ్య, అబ్దుల్ కుటుంబాలను పరామర్శించి వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంబాల శ్రీనివాస్, తోట సంతోష్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, అజ్మీర స్వామి, బుర్ర సా ్వమి, అంజీ, రమేష్, నరసింహాస్వామి పాల్గొన్నారు.

## నాకు న్యాయం చేయండి

*భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*

తన భార్య చావుకు కారణమైన, నా భార్యకు చెందిన అసైన్డ్ భూమిని కాజేసిన భూపాలపల్లి ఆర్‌డిఓ కార్యాలయ ఉద్యోగిపై చర్యలు తీసుకోని నాకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్‌ను మూగ రాజగట్టు కోరారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణంలోని 351.7 చ.గ.లు ఇంటిని, 9 ఎకరాల 11 గుంటల భూమిని నమ్మించి ఆన్‌లైన్ చేసుకొని రైతుబంధు పథకంను సైతం తీసుకుంటున్న రెవిన్యూ ఉద్యోగి విషయంలో పలుమార్లు పిర్యాదు చేసినప్పటికి సంబందిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాల్సిన ఆర్‌డిఓ, టేకుమట్ల తహసీల్దార్‌లు సంబందిత ఉద్యోగికి సహకరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ తమ కుటుంబానికి న్యాయం చేయాలని రాజగట్టు వెల్లడించారు.



## ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*



జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా ఆసుపత్రిని ఏఐటియుసి నాయకులు సందర్శించారు. అనంతరం ఆసుపత్రి సూపరెండెంట్ ఆకుల సంజీవయ్యకు సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులు తక్కువగా ఉన్నందున అపరిశుభ్రంగా ఉంటున్నందున మరి కొంత మందిని నియమించాలని, ల్యాబ్‌లో అన్ని టెస్ట్‌లను అందుబాటులోకి తీసుకురావాలని, పీపా స్కానింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. రోగులకు సరిపడా మందులు లేకుండా పోయాయని, మరింత వైద్య సేవలను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వేముల శ్రీకాంత్, నేరేల్ల జోసేఫ్, గొల్లపల్లి రాజ్‌కుమార్, మేరుగు రమేష్, బొల్లపలిల తిరుపతి పాల్గొన్నారు.

## బెస్ట్ సిటిజన్ అవార్డుకు ఎంపికైన వెంకటేష్

*భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*

బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన బత్తుల వెంకటేష్ ఎంపికయ్యాడు. డిల్లీలో ఈనెల 13న జరిగిన ఆలిండియా బహుజన రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో సామాజిక వెత్త, రాజ్యసభ సభ్యులు డాక్టర్ హనుమంతయ్య, బీఎస్‌ఏ జాతీయ అద్యక్షుడు నల్ల రాధాక్రిష్ణ, డిల్లీ ఎంఎల్ఏ విషేస్ రవి, డాక్టర్ సుబ్రమణయం చేతుల మీదుగా బత్తుల వెంకటేష్ అవార్డును అందుకున్నారు. దేశంలోని 26 రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ హాజరు కాగా అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మల్లోజు సత్యనారాయణచారి, బండెల చందర్‌రావు, బడితెల సమ్మయ్య, వల్వోజు సదానందంచారి, మామిడి శ్రీధర్ , మాతంగి రమేష్, గూడెల్లి యాకయ్య తదితరులు వెంకటేష్‌ను అభినందనలు తెలిపారు.



## అంధకారమును తెంటే దీపాలు పుస్తకాలు

*భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*



అంధకారంను తెంచే దీపాలు పుస్తకాలు అని విద్యార్థులు తప్పకుండా పుస్తక పఠనం చేయాలని భూపాలపల్లి మున్సిపల్ కమీషనర్ పూజారి అవినాష్ అన్నారు. భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ ఆద్వర్యంలో 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల రెండవ రోజు కార్యక్రమంకు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అద్యక్షత వహించగా కమీషనర్ అవినాష్, కౌన్సిలర్ సిరుప అనిల్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమంను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ పుస్తక పఠనం వలన మనో వికాసం పెరుగుతుందని, మనసులో ఉన్నటువంటి అంధకారం తొలగి విజ్ఞానం వస్తుందని అన్నారు. తరగతి పుస్తకాలతో పాటు విజ్ఞానంను పెంచే పుస్తకాలను సైతం విధ్యార్థులు పఠనం చేయాలని సూచించారు. ఈ పుస్తక ప్రదర్శనలో ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ఆద్వర్యంలో జిఎంఆర్ఎం ట్రస్ట్ అందజేసిన పుస్తకాలను ప్రదర్శించారు. అనంతంర విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించారు. గ్రంధాలయ వారోత్సవాలకు అన్ని విధాలుగా సహకరించిన ట్రస్ట్ జనరల్ సెక్రటరి గండ్ర గౌతంరెడ్డికి బుర్ర రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీ కాలేజి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, గ్రంధాలయ సిబ్బంది చంద్రమౌళి, శారద, శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీనివాస్, రాకేష్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ పోస్టర్ విడుదల

*భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*



ఈనెల 21న ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో మంగళవారం పోస్టర్‌ను విడుదల చేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద పోస్టర్‌ను తెలంగాణ మహాసభ జిల్లా అద్యక్షుడు జోరిక సదయ్య, రాష్ట్ర ఉపాద్యక్షుడు పల్లెబోయిన అశోక్‌ల ఆద్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, ఉపాద్యక్షుడు చాడ కృష్ణస్వామి, వెంగళ ఆంజనేయులు, అట్టెం రమేష్, దార్ల ఆనంద్, పోగు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రంలో విద్యను కార్పోరేట్ చేయడానికి కుట్ర జరుగుతుంది

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 15, ప్రభాతవార్త:*
సకల జనులు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో విద్యను కార్పోరేట్ చేయడానికి ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని పిడిఎస్‌యు జిల్లా



కన్వీనర్ బానోత్ దేవేందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో డిసెంబర్ 1,2,3 తేదీలలో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ స్థాపనలో కీలక పాత్ర పోషి స్తున్న పిడిఎస్‌యుకి ఎంతో త్యాగాల చరిత్ర ఉందన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు అనిల్, బాలు, ఈశ్వర్, చరణ్, లోకేష్, ప్రదీప్, శ్యామల, స్వర్ణ, కళ్యాణి, స్వప్న, రమ, మౌనిక, పూజిత, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటకు సూపర్ స్టార్ కృష్ణకు విడదీయలేని అనుబంధం

**- కాంగ్రెస్ గెలుపు కోసం మానుకోటలో ప్రచారం**

*మహబూబాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త:*
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పార్లమెంటు



కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన రామసహాయం సురేందర్ రెడ్డి గెలుపు కోసం 1991 సం॥లో కీ॥శే॥ సూపర్ స్టార్ కృష్ణ ఈ ప్రాంతానికి వచ్చి ప్రచారం చేయగా ఆ సమయంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండీ హరుణ్ స్వయంగా గాంధీ పార్కులో సూపర్ స్టార్ కృష్ణకు ప్రచార వాహనంపై పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. దీంతో మహబూబాబాద్ ప్రాంతానికి సూపర్ స్టార్ కృష్ణకు విడదీయలేని అనుబంధం ఉందని కాంగ్రెస్ కార్యకర్తలు గుర్తు చేసుకుంటున్నారు.

## రాష్ట్ర 6వ మహాసభలను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త:*
అరుణోదయ రాష్ట్ర 6వ మహాసభను జయప్రదం చేయాలని అరుణోదయ అధ్యక్ష కార్యదర్శులు కుక్కముడి యాకన్న, చిట్టిమల్ల అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక బట్టు అంజయ్య స్మారక భవనంలో రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం తమ జీవితాలను సైతం దారపోసిన కానూరి, రామారావుల నిబద్ధతే అరుణోదయ సంస్కృతికోద్యమం, సాహిత్య పోరాటాల కళాప్రదర్శన, భూస్వామ్య, సామ్రాజ్య వాద, మతోన్మాద, కులోన్మాదం కలగలిసి మనువాద ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్, సంఘ పరివార దేశంలో ఫాసిస్టు పాలన కొనసాగుతుందన్నారు. కోటి ఆశలతో కోటి రతనాల వీణ నా తెలంగాణ అనే నినాదంతో తెచ్చుకున్న తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగం, ఆదివాసుల ఆందోళనలు అల్లకల్లోలంగా ఉందన్నారు. ఈ అరుణోదయ రాష్ట్ర సాంస్కృతిక సమైఖ్య తెలంగాణ 6వ రాష్ట్ర మహాసభలను కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు, విద్యా వేత్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంద పద్మక్క, దేవేందర్, పద్మ భూషణ్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి

**- లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 15, ప్రభాతవార్త:*
అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ అన్నారు. మంగళవారం



జిల్లా కేంద్రంలోని ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో అన్ని కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ గారికి అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందచేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విగ్రహం ఏర్పాటుపై ఎవరికైనా భిన్నాభిప్రాయాలు ఉంటే కమీషనర్‌కు లెటర్‌ల ద్వారా తెలియచేయాలని లేదా కమీషనర్ ఏర్పాటుచేసే సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను తెలియచేయాలని కోరారు. ఈ సందర్భంగా కమీషనర్ దీనిపై సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు చెన్నూరి విజయలక్ష్మి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యుల్, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె. చాంద్, కుల మతాంతర వివాహితుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు చుక్క శ్రీనివాస్, జాతీయ బంజారా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ నాయక్, నాయకులు చిత్తాది సోమన్న, శశి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర 22 మహాసభలు జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త:*
దేశవ్యాప్తంగా విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి మేలు కోసం భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలు రూపొందించడానికి జరుగబోవు



పిడిఎస్యూ రాష్ట్ర 22వ మహాసభలను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు చదల ప్రశాంత్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని విజ్ఞాన భారతి కళాశాల ఆవరణలో సంఘ నాయకులతో కలిసి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో రాజ్యాంగ విరుద్ధమైన అశాస్త్రీయ కరికులాన్ని చట్టబద్ధంగా అమలు చేయనుందని ఆరోపించారు. కెజి నుండి పిజి వరకు అందరికీ ఉచిత విద్య ఇస్తానని అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 8 సం॥లు గడిచినా నేటికీ ఆ ఊసే లేదన్నారు. డిసెంబర్ 7, 8 తేదీలలో హైద్రాబాద్‌లో జరిగే 22వ రాష్ట్ర మహాసభలకు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, వేణు, సురేష్, సంతోష్, వెంకన్న, రాణి, మమత, తదితరులు పాల్గొన్నారు.

## నిరసన జిఓ కాపీల దగ్ధం

*బయ్యారం నవబంరు 15ప్రభాతవార్త:*
బిర్సముండా 147వ, జయంతి సందర్భంగా అదివాసీలకు నష్టం గలిగే నూతన అటవీసంరక్షణ 2022 నియమాలను వ్యతిరేకిస్తూ మంగళవారం మండలంలోని బీరోనిమడువ, కారుకొండగ్రామాలలో నూతన సంరక్షణ 2022 జీఓ కాపీలను ఎఐకెయంఎస్ అద్వర్యలో దగ్ధంచేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాదికారి నందగిరి వెంకటేశ్వర్లు మండల,గ్రామ నాయకులు హోలీ,పరిష్క,వెంకన్న రాంమూర్తి,వెంకట్‌నర్సు, చంటి ,వెంకటయ్య ,తదితరులు పాల్గోన్నారు.







## అంతర్గత సిసిరోడ్ నిర్మాణపనులకు శంకుస్థాపన

*గార్ల, నవంబర్15 ప్రభాతవార్త:*
మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో జిల్లాపరిషత్ 5లక్షల నిధుల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ పనులను ఎంపిపి మూడ్ శివాజీ చౌహన్ పినిరెడ్డిగూడెం పంచాయితీ సర్పంచ్



నూనావత్ జ్యోతి నర్సింహనాయక్, లతో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలనే లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయితీల రూపుదిద్ది అభ్యున్నతికి పాటుపడు తున్నారన్నారు. గ్రామపంచాయితీల అభివృద్ధిలో భాగస్వాములై ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. గ్రామాలలో అంతర్గత సిసిరోడ్ల నిర్మాణానికి జిల్లా పరిషత్ నుండి నిధులు మంజూరు చేసిన జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆంగోత్‌బిందు, అందుకు కృషి చేసిన జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, లకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి, ఉపసర్పంచ్ చింత ఎల్లయ్య, వార్డుసభ్యులు భిక్షం, జ్యోతి, నవీన్, గ్రామస్తులు నర్సింహనాయక:, నాగమణి, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, బాల, కొండయ్య, కిషన్, తదితరులున్నారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలి

*గార్ల, నవంబర్15 ప్రభాతవార్త:*
గ్రామపంచాయితీలో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరునెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సంఘం రాష్ట్ర ఉపాద్యక్షులు బండ్ల అప్పిరెడ్డి, సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్,లు డిమాండ్ చేశారు. మంగళవారం పంచాయితీలో పనిచేస్తున్న కార్మికులతో కలిసి ఎంపిడిఓకు వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గత ఆరునెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేధన వ్యక్తం చేశారు. పంచాయితీలో కార్మికులతో అన్ని విధాలపనులను చేయించుకుంటు ప్రభుత్వం నెలనెల జీతాలు అందించకపోవడం విడ్డూరంగా ఉందని, చాలీచాలని జీతాలపై ఆధారపడి కుటుంబాలను భారంగా నెట్టుకొస్తు కాలంగడు పుతున్నారని, అలాంటి దుస్థితిలో ఉన్నవారికి నెలల తరబడి జీతాలు అందక కుటుంబాలును ఎలా పోషించుకోవాలో ప్రభుత్వం ఆలోచించు కోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి కార్మికుల ఇబ్బందుల నుండి ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో సమ్మెకు దిగాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు పి.రమేష్, దాసు, దస్తగిరి, కిషన్, ప్రమ్‌కుమార్, ఉపేందర్, బంగారయ్య, రాంబాబు, జితేందర్, బాసు, శ్రీను, తదితరులున్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## పోడు భూముల సమస్య పరిష్కరిస్తాం

## ఐటిడిఏ నిధులతో త్వరలో రోడ్ల నిర్మాణం

నెల్లికుదురు,నవంబర్ 15,ప్రభాతవార్త

రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం,ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నంపెట్టె రైతన్నలకు పెద్దపీఠ వేస్తూ,తెలంగాణలో పాడిపంటలు సస్యశ్యామలం చేయడానికి అహార్నిషలు కృషిచేస్తూన్నారని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని రామన్నగూడెం క్రాస్‌రోడ్డు వద్దతోపాటు రత్తిరా ంతండ పరిధిలో సహకారం సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను, రామన్నగూడెం క్రాస్‌రోడ్డు వద్ద,చిన్ననాగారం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.కాగ రామన్నగూడెం క్రాస్‌రోడ్డు వద్ద సహకారం సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల సంక్షేమం,ఆర్దికంగా ఎదిగి ఆత్మగౌరవంగా జీవించాలనే లక్ష్యంతో అనేక రైతు సం క్షేమ పథకాలను ప్రవేశపెట్టూ రైతుల హృదయాలో ్ల చరగని ముద్రవేసుకున్నారన్నారు.రైతులకు కేసిఆర్ అందిస్తున్న సంక్షేపపథకాల్లో 24గంటల నాణ్యమైన విద్యుత్, రుణమాఫీ,పంటలకు పెట్టుబడి ఎకరాకి రూ.10వేలు,రైతు బీమా,నియంత్రిత పంటల సాగు,రైతుల సమస్యలపై వ్యవసాయ నిపుణులతో సదస్సులు నిర్వహించేకోవడానికి రైతు వేధికలు ఇలా అనేక పథకాలు అందిస్తున్న ఘనత కేవలం తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు.రైతుల పండించిన ప్రతి వరిదాన్యం గింజను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని,దళారులను ఆశ్రయించి ఆర్దికంగా నష్టపోవద్దని రైతులకు సూచించారు.

**పోడు భూముల సమస్య పరిష్కరిస్తాం,ఐటిడిఏ నిధులతో రోడ్ల నిర్మాణం** : మండలంలో ఉన్న పోడు భూములను సమస్యను త్వరలో ప్రభుత్వం పరిష్కరించేందుకు సిద్దంగా ఉందన్నారు.ఈ క్రమంలో ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులను గుర్తించి పరిష్కరించే దిశలో ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.అదే విదంగా మండలంలో మిగిలి ఉన్న లింక్‌రోడ్ల నిర్మాణాలను వివిద తండాలను అనుసందానం చేస్తూ ఐటిడిఏ నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,పిఏసిఎస్ నెల్లికుదురు,ఎర్రబెల్లిగూడెం సొసైటీ చైర్మెన్లు కాసం లక్ష్మారెడ్డి,పొనుగోటి దేవేందర్‌రావు,అర్‌ఎస్‌ఎస్ జిల్లా,మండల కోఆర్డీనేటర్లు భూక్య బాలాజీ,తొ ర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్,కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,రామన్నగూడెం సర్పంచ్ కాశమల్ల పద్మసాయిలు,ఎంపిటీసి పెరమాండ్ల సుమలతమురళి,రత్తిరాం తండ సర్పంచ్ బిక్కు నాయక్, నెల్లికుదురు సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,యాసం రమేష్‌లతో ఐకెపి ఏపిఎం ఉపేందర్,సిసిలు మహేందర్,పుల్లయ్య నెల్లికుదురు,ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ సిఈఓలు బందారపు యాదగిరి,పులి సుబాష్‌లతోపాటు పలు గ్రామాల ప్రజాప్రతిని






## అంబేడ్కర్ విగ్రహానికి అటంకంగా డబ్బా ఏర్పాటు..!

నెల్లికుదురు,నవంబర్ 15,ప్రభాతవార్త

మండలంలోని మేచరాజుపెల్లి గ్రామంలో పాఠశాల ప్రాంగణం సమీపంలో,అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు అటంకంగా ఏర్పాటు చేసిన డబ్బాను తొలగించాలని గ్రామానికి చెందిన ఎల్తూరి శ్రీనివాస్,ఎల్తూరి యాకయ్యలు డిమాండ్ చేశారు.



మంగళవారం విలేకరులతో మాట్లా డుతూ...మేము పాఠశాల ప్రాంగణం ముందు పాఠశాల విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండే విదంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఅర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొవడానికి గ్రామపంచాయతీ పర్మీషన్‌తో గద్దె నిర్మాణం చేపట్టామన్నారు.కాని కొన్ని ఆర్ధిక పరమైన కారణాల వలన అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు కొంచెం ఆలస్య మైందన్నారు.ఈలోగా పాఠశాల ముఖద్వారమునకు సమీపంలో ఇనుపడబ్బా (గుమ్సీ)ని హుటాహుటిన ఏర్పాటు చేశారన్నారు.ఈ ఏర్పాటుతో అంబేడ్కర్ విగ్రహం చుట్టు విశాలంగా ఉండాలి ్సన స్దలం లేకపోవడంతో అ ంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం ఇబ ్బందిగా మారుతుందన్నారు.దీనికి తోడు పాఠశాల గేటుకు సమీపంలో డబ్బా ఏర్పాటు చేయడంతో డబ్బా వద్ద అకతాయి పిల్లచేష్టల వలన పాఠశాల విదా ్యర్ధినిలకు భవిష్యత్‌లో సమస్యలు ఉత్పన్నమయ్యే అస్కారం పొంచి ఉందన్నారు.ఇన్ని నష్టాలతో అప్రదేశంలో ఏర్పాటు చేసిన డబ్బాను తొలగించాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి సైతం పిర్యాదు చేసినా పట్టింపు లేదన్నారు.ఇప్పటికైన గ్రామపంచాయతీ పాలకవర్గం చొరవచూపి తక్షణమే తొలగించాలని లేనియేడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## జాతీయస్థాయి చిత్రలేఖనంనకు మునిగలవీడు విద్యార్థి

నెల్లికుదురు,నవంబర్ 15,ప్రభాతవార్త

జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలకు మండలంలోని మునిగలవీడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి చరణ్ ఎంపికైనట్లు పాఠశాల ఎచ్‌ఎం టి గంగాధర్ తెలిపారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ...ఎన్‌టిపిసి సంస్ధ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలో ద్వితియస్థానం పొంది జ్ఞాపికతోపాటు రూ.30వేల ప్రైజ్‌మని గెలుచుకుని డిసెంబర్ మాసంలో డిల్లిలో జరిగే జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ నుండి ప్రాతినిద్యం వహిస్తున్న పాఠశాలకు చెందిన చరణ్‌ను స్థానిక సర్పంచ్ నల్లాని నవీన్‌రావుతోపాటు పాఠశాల పక్షాన అభినందిస్తు,అదే పోటీలో పాఠశాల నుండి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపర్చి ప్రత్యేక భహుమతికి ఎంపికైన కృష్ణవంశీలను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్సు టీచర్ రాజేష్,ఉప్యాయుని,పాల్గొన్నారు.



# కేజిబివి ఉపాద్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నర్సింహులపేట,నవంబర్ 15,ప్రభాతవార్త

కేజిబివి ఉపాద్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి విష్ణువర్దన్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేం ద్రంలోని కేజిబివి పాఠశాలలో ఉపాద్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ. ...పాఠశాలలో పనిచేస్తున్న పాఠశాల భోదన,భోదనేతర సిబ్బంది పనుల భారంతో మానసిక ఒత్తిడికి గురౌతున్నారని,పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమస్యల సాధనకు ఈ నెల 26న జిల్లా కేంద్రంలో చేపట్టె ధర్నాకు ఉపాద్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్,నాయకులు వెంక ట్రాం నర్స య్య, మోహన్, బాలాజీ, రామస్వామి ,శ్రీనివాస్,మమత,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

**పెద్దవంగరలో........**

పెద్దవంగర : రాష్ట్రంలో కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్,జిల్లా ఉపాధ్యాక్షులు సోమారపు ఐలయ్యలు డిమాండ్ చేశారు.ఈ మేరకు మండల కేంద్రంలోని కేజీబీవీలో మధ్యాహ్న సమయంలో ఉపాధ్యాయులతో కలసి పాఠశాల ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం తరపున రాజీలేని పోరాటం చేస్తామన్నారు.వారికి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇచ్చి ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే సుప్రిం కోర్టు తీర్పును అమలు చేయకుండా గురుకులాలకు ఏమాత్రం తీసిపోకుండా పని చేస్తు,చాలీచాలని జీతాలతో వారి శ్రమను దోపిడిచేసున్నరన్నారు.కాంట్రాక్టు పద్దతిని తొలగించి రెగ్యులర్ ఉపాధ్యాయులుగా గుర్తించాలని,రాత్రి విధుల నుండి తప్పించి మాట్రిన్‌లను నియమించాలని,కళాశాలలుగా ఆఫ్‌గ్రెట్ చేసిన చోట తక్షణమే ఆదనపు సిబ్బందిని నియామించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళనను మరింత ఉదృతం చేస్తామన్నారు.ఈనెల 26న జిల్లా కేంద్రాలలో,డిసెంబర్ 3న డైరెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దారవత్ దేవేందర్‌నాయక్,నాయకులు ప్రతాప్‌రెడ్డి,నరేష్,అంజనేయులు,వెంకటేశ్వర్లు,యుగేందర్,శ్రీనివాస్,సైదమ్మ ,స్రవంతి,సరిత,కల్యాణి,సంధ్యారాణి,రేణుక,సంధ్య,సిబ్బంది మమత, విజయలక్ష్మి,సుజాత,పద్మ,జ్యోతి,సుమలత తదితరులు పాల్గొన్నారు.




## పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలి

పెద్దవంగర,నవంబర్ 15,ప్రభాతవార్త

అయిదు సంవత్సరాల లోపు పిల్లలు,గర్భిణులు,బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని యంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య,జడ్పీటిసీ శ్రీరాం జ్యోతిర్మాయి సుధీర్‌బాబులు పెర్కోన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో లోప పోషణ నివారణపై సర్పంచ్,పంచాయితీ కార్యదర్శులు, ఏఎన్‌యం,ఆశవర్కర్లు,అంగాన్‌వాడి టీచర్లకు ఐసిడియస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిలుగా వచ్చి మాట్లాడారు.ఐదు సంవత్స రాలలోపు పిల్లలందరికి అంగన్వాడి కేంద్రాలలో బరువు,ఎత్తు,పోషక స్థాయిలను గుర్తిస్తున్నట్లు పెర్కోన్నారు.అదే విధంగా తల్లులకు తక్కువ ఖర్చుతో పిల్లలకు అందించే పోషకాహార పదార్థాల గురించి అవగాహన కల్పించారు.లోప పోషణ ఉన్నటువంటి పిల్లలకు ఆకలి పరిక్షలను నిర్వహించాలన్నారు.గర్భిణీలు,బాలింతలు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి ఐసిడియస్ సిడిపివోలు వారు వివరించారు.ప్రతి నెల విధిగా అంగన్వాడి కేంద్రాలలో నమోదు అయిన పిల్లల ఎత్తు బరువులు తీసి తద్వారా పోషణ లోపం తీవ్ర పోషణ లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి ఆదనపు పోషకాహారం అందించడంతోపాటు వైద్య సిబ్బందులు సమన్వయంతో వైద్య పరిక్షలు చేపట్టి పిల్లలు సాధరణ స్థితికి వచ్చే విదంగా కృషి చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని పోషణలోప రహిత మండలంగా ఉండాలన్నారు .క్షేత్రస్థాయిలో అంగన్వాడీ సేవలు మరింత విస్తృతపరిచి పోషణ లోప నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఖుర్షిద్,ఉప సర్పంచ్ రాము, మరిపెడ సిడిపివో శీరిష, తొర్రుర్ సిడిపివో హైమావతి,ఆసిస్టెంట్ సిడిపివో ఇందిరామ్మ,సూపర్‌వైజర్ కవిత ,గౌశ్య,అంగాన్వాడి టిచర్లు,ఏఎన్‌ఎంలు,ఆశ వర్కర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులు పాల్గోన్నారు.






## స్టడీ అవర్స్‌లో అల్పాహారానికి సాయం

*గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు పలువురు తమ సాయమందించారు. గూడూరు బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, మండలంలోని అయోధ్యాపురం, మచ్చర్ల ఉన్నత పాఠశాలల్లో స్టడీ అవర్స్‌కు హాజరవుతున్న విద్యార్థులకు పండ్ల రూపంలో అల్పాహారం అందించేందుకు ఖమ్మం జిల్లా జూలూరుపాడు సిఐగా పని చేస్తున్న మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన జె.వసంత్‌కుమార్ ఆర్థికసాయమందించారు. అదే విధంగా గూడూరుకు చెందిన వ్యాపారులు కొండూరు ఉమామహేశ్వర్, మచ్చిక మొగిలిలు గూడూరు బాలికల ఉన్నత పాఠశాలకు తమ వంతు ఆర్థికసాయమందించారు. విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు సహకరించిన సిఐకి, స్థానిక వ్యాపారులకు సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలు కృతజ్ఞతలు తెలిపారు. కాగా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి ప్రత్యేక చొరవ నేపథ్యంలోనే అల్పాహారం అందించే కార్యక్రమం చేపట్టినట్లు గూడూరు సిఆర్‌పి కుందూరు శోభన్‌రెడ్డి తెలిపారు.



## ఘనంగా బిర్సాముండా జయంతి

*గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*

ఆదివాసీ పోరాట యోధుడు బిర్సాముండా 147వ జయంతి వేడుకలను గూడూరు మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మండలంలోని మచ్చర్ల శివారు కొమురంభీంనగర్ సెంటర్‌లోని భీం విగ్రహం వద్ద ఎసీ స్ఎస్టీ ఉపాధ్యాయసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గూడూరులోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కూడా బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ సంఘ నాయకులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా సంఘాల నాయకులు రామయ్య, వెంకన్న, భద్రి, వీరయ్య, వెంకన్న తదితరులు పాల్గొనగా బిజెపి గిరిజనమోర్చా ఆధ్వర్యంలో కూడా గూడూరులోని ఆ పార్టీ కార్యా ల యంలో బిర్సా ముండాకు ఘనంగా నివాళులు అర్పించి స్థానిక ప్రభుత్వ ఆసు పత్రిలో రోగు లకు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్య క్రమంలో ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.



## కెజిబివి టీచర్లకు పేస్కేలు వర్తింపజేయాలి

*గంగారం, నవంబర్ 15, ప్రభాతవార్త*

కస్తూర్బా బాలికల గురుకులాల్లో అతి స్వల్పవేతనంతో విధులు నిర్వహిస్తున్న టీచర్లకు, బోధనేతర సిబ్బందికి పేస్కేలు వర్తింపజేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం డిమాండ్ చేసారు. గంగారం కెజిబివిలో మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కెజిబివిల్లో టీచర్లు శ్రమదోపిడికి గురవుతున్నారని, సమాన పనికి సమాన వేతనం అనే నిబంధన ప్రకారం ఇతర గురుకులాల సిబ్బందితో సమానంగా పేస్కేల్స్ వర్తింపజేయాలని అన్నారు. కెజిబివిలను హైస్కూల్ స్థాయి నుండి ఇంటర్మీడియట్ స్థాయి వరకు విస్తరించినప్పటికీ దానికి అనుగుణంగా ప్రభుత్వం సౌకర్యాలను విస్తరింపజేయలేదని ఆరోపించారు. అరకొర సౌకర్యాల కారణంగా అటు ఉపాధ్యాయులు ఇటు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రతిరోజు ఉదయం సాయం త్రం పాఠశాల ముందు ఫోటోలు దిగి పంపించాలన్న నిబంధనలను అధికారులు విరమించుకోవాలని డిమాండ్ చేసారు. కెజిబివిల్లో సమస్యల సాధన కోసం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మైస శ్రీనివాస్, ఎం సాంబయ్య, బలాస్టి రమేష్, పద్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సేవా సంస్థ చెద్దర్ల పంపిణి

*కేసముద్రం, నవంబర్ 15, ప్రభాతవార్త*

మండలానికి చెందిన నిరుపేద వృద్ధులు, వితంతువులకు పిడిఎస్‌ఎస్ స్వచ్ఛందసేవా సంస్థ ఆధ్వర్యంలో చెద్దర్లు పంపిణి చేసారు. ఆ సంస్థకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు వారి పెళ్లిరోజును పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు చైతన్యనగర్ కాలనీలోని క్రీస్తు మహిమ సంఘంలో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ తిరుపతిరావు మాట్లాడుతూ పేదవారికి అండగా ఉంటున్న పిడిఎస్‌ఎస్ స్వచ్ఛందసేవా సంస్థ వారి సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ప్రతిఒక్కరు తమ పెళ్లిరోజు, పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. పేదల మధ్య వేడుకలు జరుపుకొని వారికి సేవలు చేస్తే దేవుడు కరుణిస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గూగుల్, పిడిఎస్‌ఎస్ నిర్వాహకులు పిల్లి కుమారస్వామి, సుధాకర్, రాజశేఖర్, సుందర్, వెంకన్న, సురేష్, సతీష్, రాకేష్, ప్రభుజీవన్, సారంగపాణి, ఇజ్రాయిల్ పాల్గొన్నారు




## టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

*కేసముద్రం, నవంబర్ 15, ప్రభాతవార్త*

ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చూపుతున్న ఉదాసీనతను నిరసిస్తూ మండలంలోని మహమూద్‌పట్నంలోని కెజిబివి పాఠశాల ముందు టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు సిహెచ్ వెంకట్రాంనర్సయ్య మాట్లాడుతూ కెజిబివిలలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బోధన, బోధనేతర సిబ్బందిని రెగు ్యలర్ చేయాలని డిమాండ్ చేసారు. తమ డిమాండ్ల సాధన కొరకు ఈనెల 26న జిల్లా కలెక్టర్, డిసెంబర్ 3న హైదరాబాద్‌లోని డైరెక్టర్ కార్యాలయాల ముందు నిర్వహించతలపెట్టిన ధర్నా కార్యక్రమాలకు కెజిబివిల నుండి సిబ్బంది పెద్దెత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చీకటి ఉపేందర్, వెంకటేశ్వర్లు, నర్సింహారాజు, నర్సయ్య, మోహన్‌కృష్ణ, గోవర్ధన్, ఎస్‌ఓ నీలిమ, సిఆర్‌టీలు పాల్గొన్నారు.




## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

*గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*

మండలంలోని ఆయోధ్యాపురం జెడ్పీ హైస్కూల్ నుండి జాతీయ మెరిట్ సా ్కలర్‌షిప్స్ పొందేందుకు అర్హత పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేసారు. ఈ పాఠశాల నుండి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్సల కొరకు 18 మంది విద్యార్థులు అర్హత పరీక్షలకు హాజరువుతున్న క్రమంలో పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు ఆకారపు రమేష్ దంపతుల ఆధ్వర్యంలో రూ.5 వేల విలువ గల స్టడీ మెటీరియల్‌ను మంగళవారం సదరు విద్యార్థులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 18న చెకుముకి టాలెంట్ పరీక్షలు

*గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*

ఈనెల 18న మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పాఠశాలల స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు పులుసం సాంబయ్య తెలిపారు. ఈమేరకు మండలంలోని పొనుగోడు గ్రామ ఉన్నత పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్టు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. హైస్కూల్స్‌కు చెందిన 8 నుండి 9వ తరగతి వరకు విద్యార్థులందరూ ఈ టాలెంట్ టెస్టులో పాల్గొనే విధంగా ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొనుగోడు హైస్కూల్ హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సాముండా జయంతి వేడుకలు

*జనగామ టౌన్, నవంబరు15 ప్రభాతవార్త :*

భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా గిరిజన మోర్చ అధ్యక్షులు రామకోటి నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం బిర్సా ముండా జయంతి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఉడుగుల రమేష్ హాజరై



మాట్లాడుతూ భారతీయ అటవిజాతుల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు ఇతడు ముండా జాతికి చెందినవాడని, 19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్, ఝార్ఖండ్ ఆటవిక ప్రాంతాల్లో బ్రిటీష్ కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడన్నారు. తద్వారా భారతస్వాతంత్రోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడన్నారు. ఇతడి గౌరవార్థం భారత పార్లమెంట్‌లోని సెంట్రల్‌హాల్‌లో ఈయన చిత్రపటం ఉందని, ఈవిధంగా సత్కరింపబడిన ఏకైక ఆటవి జాతుల నాయకుడు బిర్సాముండా అని కొనియాడారు. కార్యక్రమంలో పార్లమెంట్ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్, ఫలిం సెన్సార్‌బోర్డు మెంబర్ దండు శ్రీనివాస్, ఎస్టీమోర్చ పట్టణ అధ్యక్షులు తిరుపతిమధు, కోట వినోద్‌కుమార్, సందీప్, తోకల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కారుఢీకొని మహిళ దుర్మరణం

*జనగామ టౌన్, నవంబరు15 ప్రభాతవార్త :*

కారుఢీకొని ఓ మహిళ అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. బాధితుడు బాల్దె బాలయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ పట్టణంలోని కుర్మవాడకు చెందిన బాల్దె బాలయ్య భార్య బాల్దె మంగమ్మ (50) రోజువారిలాగే మంగళవారం కూలీ పని నిమిత్తం నిడిగొండ గ్రామానికి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి చేరేందుకు గాను జెర్సీడైరీ దగ్గరలో జనగామకు తిరిగి రావడానికి ఎన్‌హెచ్-163పై జాతీయ రహదారి దాటుతుండగా హైదరాబాద్ నుంచి హన్మకొండకు వెళ్లుతున్న టీఎస్03ఈయు6727 నంబరుగల మారుతి సుజుకి కారు అతివేగంగా వచ్చి మంగమ్మను ఢీకొనడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు బాలయ్య తెలిపారు. అతివేగంగా, నిర్లక్ష్యంగా కారును నడిపి తన భార్య మంగమ్మ మృతికి కారణమైన కారు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# తొలిమెట్టు కార్యక్రమంను సమర్థవంతంగా అమలు చేయాలి

## ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి... జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా



**భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త**

జిల్లాలోని 363 ప్రభుత్వ ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. తొలిమెట్టు కార్యక్రమం అమలుపై ప్రగతి భవన్ సమావేశ మందిరంలో మంగళవారం విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక దశలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయని, 75 శాతం మంది విద్యార్థులకు పూర్తి స్థాయి ప్రమాణాలు ఉండటం లేదని, జాతీయ సర్వే ప్రకారం దేశంలో చివరి నుండి 3వ స్థానంలో ఉందని తెలిపారు. ప్రాథమిక విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచి మంచి ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో, పిల్లల కనీస ప్రమాణాలపై శ్రద్ధఓ తొలిమెట్టు కార్యక్రమంను అమలు చేస్తునా ్నమన్నారు. జాతీయ స్థాయిలో విద్యార్థులలో నాణ్యత ప్రమాణాలు 59 శాతం ఉంటే తెలంగాణలో కేవలం 28 శాతం ఉండటం విచారకరమని, సమూలంగా మార్చే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు. బీహార్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలతో పోల్చితే అత్యధిక సదూపాయాలు, వసతులు అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. జిల్లాలో అమలు అవుతున్న తొలిమెట్టు కార్యక్రమం పర్యవేక్షిస్తున్న 35 మంది నోడల్ అధికారులను కలెక్టర్ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నవంబర్ 30 నాటికి విద్యార్థుల ప్రమాణాలు మెరుగుపరచటం కోసం ప్రణాళికలను సిద్ధం చేయాలని కోరారు. జిల్లాలో విద్యాశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో తొలిమెట్టు పకడ్బందిగా అమలు చేయాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్, సంబంధిత విద్యా శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఆధార్ నవీకరణ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్



**భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త**

జిల్లాలోని పౌరులందరూ తప్పనిసరిగా ఆధార్ నవీకరణ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో ఈడిఎం శ్రీకాంత్‌తో కలిసి మంగళవారం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, పౌర సేవలను పొందాలనుకుంటే ఆధార్‌కార్డు నవీకరణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు. 2016 కంటే ముందు ఈ గుర్తింపు కార్డు పొందిన వారంతా యుఐడిఏఐ ఆదేశాల ప్రకారం సంబంధిత పత్రాలతో మీ సేవ కేంద్రాలలో సంప్రదించాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డు వివరాలను కూడా ఆధార్‌కు అనుసందానం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# పిల్లల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చూపవద్దు

## జెడ్పీ సీఈవో రమాదేవి

**మహబూబాబాద్ రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త:**

పిల్లల ఆరోగ్యం పట్ల అంగన్వాడీ కేంద్రాల సిబ్బందులతో పాటు తల్లిదండ్రులు నిర్లక్ష్యం చూపకుండా పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా ప్రజాపరిషత్ అధికారి రమాదేవి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోప పోషణ ఏవిధంగా పిల్లలలో సంభవిస్తుందని వారిని ఎలా గుర్తించాలని ఏవిధమైన సహాయం అందించాలని ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, మహిళా శిశు సంక్షేమాధికారి నర్మద, వార్డు కౌన్సిలర్ బి. అజయ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో హరిప్రసాద్, సీడీపివో డెబోరా, తదితరులు పాల్గొన్నారు.

# అందరి సమిష్టి కృషి ఫలితమే మెడికల్ కళాశాల ప్రారంభం



## జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**

నర్సింగ్ మెడికల్ కళాశాల నిర్మించుకోవడం సువర్ణాక్షరాలతో లిఖించుకునే రోజైందని, చరిత్రలోనే మరపురాని రోజని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలో నిర్మించిన వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హైద్రాబాద్ ద్వారా ఆన్‌లైన్ ద్వారా నర్సింగ్ కళాశాల తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. శశాంక మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో చేపట్టిన సమిష్టి కృషి ఫలితమే నిర్మాణం జరిగిందన్నారు. కళాశాలకు నిర్మిస్తున్న రహదారిని త్వరితగతిన పూర్తి చేయాలని, 150 సీట్లకు గాను 90 మందికి హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందని, మిగిలిన వారికి హాస్టల్ వసతి సదుపాయాల కోసం ఏర్పాటుచేస్తున్నామన్నారు. దూరమైన వారికి ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పిస్తున్నామని, విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కలిగిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, ఆర్డీవో కొమురయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపల్ జె. వెంకటేశ్వర్లు, కళాశాల సూపరింటెండెంట్ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, ప్రభుత్వాసుపత్రి వైద్యులు వెంకట్రాములు, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తహశీల్దారు నాగభవాని, వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్ నాయక్, అధికారులు తనేశ్వర్, సీతామహాలక్ష్మి, పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో ప్రజలకు భాగస్వామ్యం

## జనగామలో సీసీకెమెరాల కంట్రోల్‌రూం ప్రారంభించిన సీపీ డా.తరుణ్‌జోషి





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

నేరాల నియంత్రణలో భాగంగా జనగామ, జనగామ పట్టణ పోలీస్ ఆధ్వరనయంలో పట్టణంలో ప్రజల భాగస్వామ్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీకెమెరాల కమాండ్ కంట్రోల్ రూంను వరంగల్ పోలీస్‌కమిషనర్ డా.తరుణ్‌జోషి మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పోలీస్‌కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పబ్లిక్ సెక్యూరిటీ కౌన్సిల్ ఏరఆ్పటు చేయడం జరుగుతుందని, ఇందులో నేరాల నియంత్రణలో ప్రజలను భాగస్వామ్యం చేయబడుతుందన్నారు. సీసీకెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను నియంత్రించడం సీసీకెమెరాల ద్వారానే సాధ్యపడుతుందని, సీసీకెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరం జరిగిన తీరుతెన్నులతో నేరస్తులను గుర్తించడం సులభం అవుతుందన్నారు. అదేవిధంగా నేరదర్యాప్తుకు సీసీకెమెరాలు కీలకంగా ఉంటాయని, ప్రస్తుత రోజుల్లో సీసీకెమెరా నేరాలను నియంత్రించడంలో చాలా కీలకంగా నిలుస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో జనగామ పట్టణంలో పూర్తిస్థాయిలో సీసీకెమెరాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందించడం జరిగిందని, ప్రస్తుతం ఏర్పాటు నెలకొల్పబడిన సీసీకెమెరాలను నూనతంగా ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఇందుకోసమని ప్రత్యేకంగా పోలీస్ అధికారులను నియమించడం జరిగిందని, ప్రజలు సైతం తమ వ్యక్తిభద్రత కోసం తమ ఇండ్లలో సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీస్‌కమిషనర్ తెలిపారు. ఈసందర్భంగా సీసీకెమెరాల ఏర్పాటుకు కృషిచేసిన అధికారులను పోలీస్‌కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం, ఏసీపీలు కొత్త దేవేందర్‌రెడ్డి, రఘుచందర్, జనగామ పట్టణ సీఐ ఎలబోయిన శ్రీనివాస్, ఘన్‌పూర్ సీఐ రాఘవేందర్, జనగామ రూరల్ సీఐ సంతోష్,జనగామ ఎస్ఐలు రఘుపతి, శ్రీనివాస్, జీనత్, రుక్మాచారితోపాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

వివిధ ప్రభుత్వ హాస్టళ్లలో విద్యనభ్యాసిస్తున్న విద్యార్థుల ఆరోగ్య సంక్షేమం పట్ల హాస్టల్ వార్డెన్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అన్నారు. రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లాలోని రెసిడెన్షియల్ ఆశ్రమ పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయాలు, మైనార్టీ వెల్ఫేర్ సంస్థలు, వివిధ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పౌష్టికాహారం పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత మొదలైన అంశాలపై హాస్టళ్లలో పనిచేస్తున్న వార్డెన్‌లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పర్యవేక్షణ, పరిస్థితులపై చేసుకునేది హాస్టల్ వార్డెన్‌లపై ఉందని, అంతేగాక విద్యార్థులకు సమతుల్యమైన ఆహారాన్ని అందించాలని ముఖ్యంగా కౌమార దశలో ఉన్న ఆడపిల్లలో రక్త హీనత ఉంటుందని నివారించడానికి ఆకు కూరలు, ఐరన్ ఉండే కాయగూరలు, పండ్లు అందించాలని ఆ ప్రాంతంలోని వైద్య సిబ్బంది ఆయా హాస్టళ్లను సందర్శించినప్పుడు రక్త పరీక్షలు చేయించి రక్తహీనత ఉన్నటువంటి వారికి ఐరెన్ పోలిక్ యాసిడ్ ట్యాబ్‌లెట్లను అందించాలన్నారు. హాస్టళ్లో సరైన ఖాళీ స్థలం ఉన్నట్లయితే కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసుకోవాలని అందులో వీలైనన్ని ఆకు కూరలు పెంచేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన తెలిపారు.

అంతే కాకుండా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతను నేర్పించాలని వైద్య సిబ్బంది సందర్శణలో విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన తరగతులను నిర్వహించేటట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ రీజనల్ కోఆర్డినేటర్ శ్రీమతి శ్రీపాల, జిల్లా సర్వలైన్స్ ఆఫీసర్ డా.వాణిశ్రీ, మీడియా ఆఫీసర్ వేముల అశోక్‌రెడ్డి, డీపీహెచ్‌ఎన్‌వో సుశీల, డిప్యూటి డిమె ప్రసాద్, జిల్లా ఉపవైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ యాకూబ్‌పాషా, మైనార్టీ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ సతీష్, మాధవరెడ్డి, రమేష్, రెసిడెన్షియల్ స్కూల్ హాస్టళ్లలో పనిచేస్తున్న వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.




